Published from Vijayawada RNI NO:APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

ప్రజాభూమి కావలెను ప్రజాభూమి

ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ఉమ్మడి 13 జిల్లాలలో 5 జిల్లాలకు RNI అనుమతి కలిగి ప్రతిరోజు ప్రింటింగ్ అవుతున్న ప్రజాభూమి దినపత్రికకు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి , ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, కర్నూలు జిల్లాలకు బ్యూరో ఇంచార్జ్ లు కావలెను. ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించండి

చీఫ్ ఎడిటర్ 95021 16677

విజయవాడ Vijayawada

సంపుటి:14 | సంచిక:78 | బుధవారం | జులై 30, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల: 3 రూ

Vol.No.14 | Issue No.78 | Tuesday | 30 July 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana




# ఏపీ, అమరావతి అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామిగా ఉంటుంది

**2019 తర్వాత ఏపీలో వచ్చిన ప్రభుత్వం నుంచి సహకారం ఆగిపోయింది**
**సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటన ఫలప్రదం కావాలి**
**సింగపూర్ దేశ మంత్రి టాన్సీ లెంగ్ కీలక ప్రకటన**
**ధన్యవాదాలు తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబు, సింగపూర్ భాగస్వామ్యం విలువైందని ప్రకటన**

సింగపూర్: సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటనలో ఉండగానే ఆ దేశ మానవనరులు, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి టాన్సీ లెంగ్ కీలక ప్రకటన చేశారు. వివిధ రంగాల్లో ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేయడానికి సంసిద్ధతను వ్యక్తం చేయడమే కాకుండా.. గత ప్రభుత్వ విధానాలను ప్రస్తావిస్తూ ఎక్స్ వేదికగా సింగపూర్ మంత్రి చేసిన ప్రకటన ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఆంధ్రప్రదేశ్, అమరావతి అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యంగా ఉండేందుకు సిద్ధంగా ఉందని ఆ దేశ ట్రేడ్ ఇండస్ట్రీ శాఖలోని మానవ వనరులు, శాస్త్రసాంకేతిక మంత్రి టాన్ సీ లెంగ్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిగిన సమావేశంపై ఎక్స్ హ్యాండిల్ లో ట్వీట్ చేసిన ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రాజెక్టుల్లో ఏపీతో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నట్టు వెల్లడించారు. వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, పునరుత్పాదక ఇంధనం లాంటి రంగాలు పెట్టుబడులకు అనుకూలమని టాన్సీ లెంగ్ పేర్కొన్నారు. భారత్ లో అత్యంత వేగంగా ఎదుగుతున్న రాష్ట్రాల్లో ఒకటైన ఏపీలో ఫుడ్ ఎంపైర్, ఎవర్ వోల్ట్ లాంటి సింగపూర్ కంపెనీలు ఇప్పటికే ఏపీలో పెట్టుబడులు, కార్యకలాపాల విస్తరణకు ఆ సంస్థలు ఎదురు చూస్తున్నాయని పేర్కొన్నారు.

మిగతా 2లో..



**గ్రామస్తులతో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి ముందస్తు సమాచారం ఇవ్వాలి**
**అటవీ శాఖ సిబ్బంది ఆయా గ్రామాల్లో నిరంతర పర్యవేక్షణ చేయాలి**
**అటవీ శాఖ ఉన్నతాధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలు**

# ఏనుగులు సంచరించే ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:
చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఏనుగులు గుంపులు గుంపులుగా సంచరిస్తున్న క్రమంలో అటవీ శాఖ సిబ్బంది గ్రామాలలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. సోమవారం ఉదయం అటవీ శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ఏనుగుల గుంపుల సంచారం, పంట పొలాలను ధ్వంసం చేయడం, ఏనుగుల దాడిలో ఇటీవల ఒక రైతు దుర్మరణంపై సమీక్షిం చారు. సోమవారం ఉదయం చంద్రగిరి నియోజకవర్గం పరిధిలో ఏనుగుల గుంపు తిరుగుతూ పొలాలు ధ్వంసం చేసిన ఘటనపై అధికారులు వివరాలు అందించారు. 11 ఏనుగులు (ఇందులో నాలుగు ఏనుగులు పిల్లలు) ఒక గుంపుగా తిరుగుతూ కళ్యాణి డ్యామ్ సమీపంలోని సత్యసాయి ఎస్టీ కాలనీ దగ్గర పొలాలు, తోటలు తొక్కివేశాయని వివరించారు. డ్రోన్ ద్వారా ఏనుగుల గుంపు కదలికలను పరిశీలిస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఏనుగులు ఎటువైపు వెళ్తున్నాయి అనేది పరిశీలించడానికి డ్రోన్ టెక్నాలజీ వినియోగిస్తున్న క్రమంలో... అవి వెళ్ళే అవకాశం ఉన్న మార్గాల్లోని గ్రామాలవారిని అప్రమత్తం చేయడంలో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు.

మిగతా 2లో..

# అమ్మవారి ఉత్సవాలు అదరహో అనాలి




**ఉత్సవాల విజయవంతానికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం**
**- ఉత్సవాల నిర్వహణలో అధికారులు సమన్వయం కీలకం**
**- సామాన్య భక్తుల సంతృప్తికే తొలి ప్రాధాన్యత**
**- సాంకేతికత, ఏఐ టూల్స్ వినియోగానికి సన్నద్ధం**
**- భక్తులకు మధురానుభూతి కలిగించేలా ఈ ఏడాది దసరా ఉత్సవాలు**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్వీ రాజశేఖరబాబు**

2

# కాలుష్యరహిత హైదరాబాదే లక్ష్యం

**పాతికేళ్ల అవసరాలకు తగినట్లు ప్రణాళికలు...**
**మెట్రో పనులు వేగవంతం చేయాలి...**
**నగరానికి ఐకానిక్ గా మూసీ అభివృద్ధి ఉండాలి...**
**ఎంఏయూడీ సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి**

**ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-**
హైదరాబాద్ నగరాన్ని పర్యావరణహితంగా మార్చాలని ముఖ్య మంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. విపరీతమైన కాలుష్యంతో ఢిల్లీ, ముంబయి, చెన్నై వంటి నగరాల్లో ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని... అటువంటి పరిస్థితి హైదరాబాద్ నగరంలో తలెత్తకూడదన్నారు. కోర్ సిటీలో ఉన్న కాలుష్యకారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలించాలని సీఎం ఆదేశించారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మంగళవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్ నగరాన్ని కాలుష్యరహితంగా మార్చేందుకు అవసరమైన సంస్క రణలు చేపట్టాలని... ఇందుకు రానున్న 25 ఏళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇందుకుగానూ ఢిల్లీ, ముంబయి, చెన్నై వంటి నగరాల్లో సమస్యలను అధ్యయనం చేయాలని పేర్కొన్నారు. నగరం లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ కేబులింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో అన్ని శాఖలు సమగ్ర డీపీఆర్‌లు తయారు చేయాలని సీఎం సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలని... నిర్మాణ రంగ వ్యర్థాలను సిటీలో ఎక్కడపడితే అక్కడ డంప్ చేయకుండా చూడాలని సీఎం ఆదేశించారు. ఉద్దేశపూర్వకంగా అలా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.



హైదరాబాద్ నగరంలో మంచినీటి సరఫరా, మురుగు నీటి సరఫరా వ్యవస్థను పూర్తిగా సంస్కరించాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందేలా హైదరాబాద్ నగర మంచినీటి సరఫరా.. సీవరేజీ బోర్డు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సీఎం ఆదేశించారు. బోర్డు తమకున్న వనరులను ఏవిధంగా సద్వినియోగం చేసుకోవాలనే అంశంపై ప్రత్యేక ప్రణాళిక రూపొంచుకోవాలని సీఎం సూచించారు. ఓఆర్ఆర్ పరిధిలోని వారసత్వ కట్టడాల సంరక్షణ, వాటిని పర్యాటక ప్రదేశాలుగా తీర్చిదిద్దేందుకుగానూ కులీకుతుబ్ షాహీ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ మార్గదర్శకాలను సవరించి దానిని మరింత బలోపేతం చేయాలని సీఎం ఆదేశించారు. మార్గదర్శకాల రూపకల్పనలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పాతబస్తీలో మెట్రో పనుల పరిస్థితిపైనా సీఎం ఆరా తీశారు. మిగతా 2లో..




# ఆగస్టులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
ఆగస్టు 25 నుంచి 31 వరకూ రాష్ట్రవ్యాప్తంగా రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ చేయనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఎక్కడా అక్రమాలకు ఆస్కారం లేకుండా స్మార్ట్ కార్డులు రూపొందించామని తెలిపారు. కొత్తగా 9 లక్షల మందికిపైగా రేషన్ కార్డు లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లు ఈ కార్డులు

# కృష్ణ..కృష్ణా...నీ అవినీతికి అడ్డే లేక పోయేనే...?





మన పాపకయితే ఓ ప్లాట్ కావాలంటా...!
పురపాలక సంఘానికయితే ప్లేట్ ఇవ్వాలట...!
ప్లేట్ అయితే అడుక్కోవడానికి సరిపోతుందని కాబోలు..
ఎవడబ్బ సొమ్మని ప్లాట్ లు ఇవ్వాలో...
ఇక జనానికి వీరు చేసే మేలేమిటో మరి..
అక్రమ కట్టడాల కోసమే కూటమి కండువా కప్పుకున్నది
సుజనా స్పందిస్తే గానీ సంచి బరువు తగ్గక లేదని. .?
మైమరిపిస్తున్నాయి మైలవరపు మాయలు..
కట్టడం అక్రమమైన సక్రమమైన సంచి నింపాల్సిందే నట...
మీడియా పేరుతో నొక్కేయడం... నెల రోజులు తరువాతి నై అనడం...
ఇది నేటి కృష్ణుడి మాయ జాలం...

అవాక్కవతున్నారు అవినీతి అధికారులు సైతం...
వసంతమెమో వారి సొంతం అయ్యిందని అంటుంటే...
వరుస అక్రమ నిర్మాణాలు ఆయన సొంతం అవుతుంటుంటే..
వసంతం వారి సొంతమై, మురళీ గానం కృష్ణ గానం తో కలిసి పోతే...
కార్పొరేషన్ సంఘతి కాకులరెరుకనా...
ఇన్ని గాణాలు ఒక్కటయితే మైలవరపు గానం మురిసిపోదా..
45 డివిజన్ లో అక్రమ కట్టడాలు మూడు పువ్వులు ఆరుకాయ లుగా విరాజిల్లుతుంటే...
డీసీపీ బోస్ దండించలేని స్థితిలో ఉన్నాడంటుంటే...
కూటమి లో ఉంటే ఎన్ని అక్రమ కట్టడాలైన కట్టుకో వచ్చనే కూతలు కూస్తుంటే...
కమిషనర్ గారి కళ్ళకు గంతలు కడుతుంటే...
సిటీ ప్లానర్ సంచి నింపుకొని చల్లగా సేద తీరుతున్నాడని తప్పేట వేస్తుంటే..
ప్లానింగ్ సెక్రటరీ లు బాగానే ప్లాన్ వేస్తుంటే..
అంతా పక్కాగా అందరూ ప్లాన్ వేస్తుంటే

అక్రమాలని అడిగేవారేవరని అంటుంటే..
ఓ పురపాలకసంఘమా నీ పురాణం వినడం సాధ్యమా అంటుంటే...
ఇక ఈ 45 డివిజన్ అక్రమ కట్టడాలు ఆపేదెవరు..అడ్డుకునేదెవరూ?

(రామమోహన్ రెడ్డి)

ఏదయినా నిర్మాణం చేపట్టాలంటే అనుమతులు ఇవ్వాల్సిన బెజవాడ పట్టణ ప్రణాళిక శాఖ అధికారుల పరిస్థితి విచిత్రంగా ఉంది.పెళ్లి ముందా శోభనం ముందా అంటే ఎవరైనా పెళ్లి చేసుకొని శోభనం చేసుకోరా బాబు అది అధికారికం అంటారు. అయితే పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని సర్కిల్ -1కార్యాలయ అధికారుల తీరు విచిత్రంగా కనిపిస్తోంది.

మిగతా 2లో..





ప్రజాభూమి

## ఆగస్టులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

మొదటిపేజీ తరువాయి

అంది స్తారని ఇంకా జిల్లాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు ఇస్తారని చెప్పారు. అలానే కొత్తగా ఇచ్చే రేషన్ కార్డులు అన్ని ఉచి తంగా అందిస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.జాతీయ ఆహర భద్రతా చట్టం ప్రకారం కేంద్రం సాయంతో రాష్ట్ర ప్రభుత్వం రైస్ కార్డులు ఇస్తుందని మంత్రి మనోహర్ తెలిపారు. పాత విధానాన్ని మార్చి స్మార్ట్ రైస్ కార్డులు ఇచ్చేందుకు డిజిటలైజ్ చేశామని, అలానే కార్డులపై ఎక్కడా నాయకుల ఫొటోలు ఉండకుండా డిజైన్ చేశామని వెల్లడించారు. కుటుంబ సభ్యుల ఫొటోలు మాత్రమే ఈ కార్డులో ఉండనున్నాయని అన్నారు. ఈ స్మార్ట్ రేషన్ కార్డులను డెబిట్, క్రెడిట్ కార్డు సైజులలో ఇవ్వబోతున్నామని, ఇంకా కుటుంబ సభ్యుల వివరాలు, కార్డు నెంబర్‌లు బాగా కనిపించేలా చర్యలు తీసుకున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. క్యూఆర్ కోడ్ ద్వారా ట్రాన్సక్షన్ జరిగిన వెంటనే సెంట్రల్ ఆఫీసులో తెలుస్తుందని మంత్రి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 94 శాతం మందికి ఈకేవైసీ చేశామని అలానే రాష్ట్ర వ్యాప్తంగా 29,786 రేషన్ షాపులలో ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు ఇవ్వాలని ఆదేశిస్తున్నామని మంత్రి తెలిపారు. 65 ఏళ్లు దాటిన వృద్ధులకు 26వ తేదీ నుంచి 30వ తేదీల మధ్య సరుకులు హోం డెలివరీ చేస్తామని అన్నారు.

# సంపాదకీయం

## ఉత్తరాంధ్రను నాగబాబు కు ఇచ్చేశారా ..!?



జనసేన నాయకుడు, ఎమ్మెల్సీ నాగబాబుకు.. ఉత్తరాంధ్రలోని మూడు జిల్లాలను ఇచ్చేశారా? ఇక, పార్టీ కార్యక్రమాలను.. పార్టీ తరఫున వాయిస్‌ను ఆయనే వినిపించనున్నారా? అంటే.. ఔననే సమాధానమే వినిపిస్తోంది. తాజాగా నాగబాబు ఇదే విషయాన్ని చెప్పుకొచ్చారు. తానే ఉత్తరాంధ్ర రాజకీయాలను చూస్తానని.. పార్టీని డెవలప్ చేస్తానని చెప్పారు.దీంతో ఉత్తరాంధ్రపై నాగబాబు ప్రత్యేక దృష్టి పెట్టనున్నారన్న చర్చ సాగుతోంది. ప్రత్యేకంగా మూడు జిల్లాలపై ఆయన రాజకీయాలు విభిన్నంగా ఉంటాయని అంటున్నారు. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం.. జిల్లాల్లో నాగబాబు హవా పెంచుకునేందుకు గత ఎన్నికలకు ముందు కూడా ప్రయత్నించారు. అయితే.. అనుకున్న విధంగా పట్టు రాలేదు. ముఖ్యంగా విశాఖలోని అనకాపల్లి నుంచి ఆయన పార్లమెంటుకు పోటీ చేయాలని భావించారు. కానీ.. అనుకున్నట్టుగా ఆ ఎన్నికల్లో ఆయనకు టికెట్ రాలేదు. దీంతో సైలెంట్ అయ్యారు. ఇప్పుడు ఎమ్మెల్సీగా ఉన్న నాగబాబు.. వచ్చే ఎన్నికలకు ఇప్పటి నుంచే ప్రయత్నాలు ముమ్మరం చేయాలని పార్టీ నాయకులకు తేల్చి చెప్పారు. తాను అండగా ఉంటానన్నారు. నెలకు ఓ వారం రోజులు పాటు.. ఉత్తరాంధ్రలోనే పర్యటిస్తానని కూడా కార్యకర్తలకు తెలిపారు. ఈ క్రమం లో నాగబాబు ఉత్తరాంధ్ర జిల్లాలపై పట్టు సాధించే ప్రయత్నం చేస్తున్నారన్నది రాజకీయ వర్గాల్లో చర్చ కు దారితీసింది. ఉత్తరాంధ్రలో గిరిజన సామాజిక వర్గాలు ఉన్న నియోజకవర్గాలు ఎక్కువగా ఉన్నాయి. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. ఆయా నియోజకవర్గాలపై ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నా రు. గిరిజనులకు చేరువ అవుతున్నారు. ఈ క్రమంలో ఆయా నియోజకవర్గాల వరకు నాగబాబు పరిమితం అయితే అది వైసీపీని దెబ్బ తీస్తుంది కాబట్టి.. కూటమి హ్యాపీ. కానీ.. అలా కాదని.. మొత్తంగా మూడు జిల్లాల్లోనూ జనసేన దే ఆధిపత్యం అన్నట్టుగా ఆయన రాజకీయాలు చేస్తే.. శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరంలో బలంగా ఉన్న టీడీపీ నియోజకవర్గాల్లో మాత్రం.. వివాదాలకు ఆజ్యం పోసినట్టు అవుతుంది. ఇప్పటికే పిఠాపురం వంటి నియోజకవర్గాల్లో నాగబాబు.. చేసిన వ్యాఖ్యలు వివాదం అయ్యాయి.

కూటమిలో సఖ్యతలేని పరిస్థితి ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకుని నాగబాబు అడుగులు వేయాల్సి ఉంటుంది. అందరినీ కలుపుకొని పోవాలని ఆయన నాయకులకు చెబుతున్నారు. కానీ, ఆయన వరకు వస్తే.. ఏమేరకు ఈ ఫార్ములా సక్సెస్ అవుతుందో చూడాలి.

# కృష్ణ..కృష్ణా...నీ అవినీతికి అడ్డే లేక పోయేనే...?

మొదటిపేజీ తరువాయి

పెళ్లి తరువాత ఆయిన ఓకే ముందు శోభనం చేసుకో పిల్లాడు ఆడ మగ అన్నది చూసి అప్పుడే పెళ్లి సర్టిఫికెట్ ఇస్తాం లే అది కూడా ఎవరైనా ప్రజాభూమి పత్రికా లాంటి వాడు ఈ రహస్యం తెలుసుకుని ప్రశ్నిస్తే అని అంటున్నట్లు ఉంది ఇక్కడ నీతికే నీతి చెప్పే ఈ అధికారుల తీరు. ఏమయ్యా ఇలా అనొచ్చా అని కొందరు విమర్శలు చేయచ్చు.

అయితే ఇందుకు సంబంధించిన బాధాకరమైన అంశాలు బోలెడు చెప్పచ్చు.ఇదే 45 డివిజన్ లోఒక చౌదరి మంగళగిరి ప్రాంతం నుంచి వచ్చి సితార సెంటర్ తాజా కూరగాయల మార్కెట్ ఏర్పాటు కోసం స్థలం లీజుకు తీసుకుని షెడ్ వేసుకుని ప్రారంభించడానికి సిద్ధం అవ్వగా ఆ ప్రాంతాన్ని శాసించే కూటమి నేత (45 డివిజన్ నాయకుడు )డిమాండ్ కు టిపిఓ మురళీ గౌడ్ ,ప్లానింగ్ సెక్రటరీ ఒత్తిడి భరించలేక భార్య పుస్తులు అమ్మి జీవనాధారం కోసం వచ్చి అట్లే షేడ్ ను పీకేసి వచ్చిన దారెమ్మటి వెళ్ళిపోయిన ఉదంతం లేకపోలేదు. నాయకుడంటే నలుగురికి మంచి చేస్తూ తాను నష్టపోవడానికి కూడా సిద్ధంగా ఉంటారు. వారినే అసలైన నాయకుడు అంటారు.కానీ ఇక్కడ నలుగురిని ముంచి నాలుగు అక్రమ కట్టడాలు కట్టించి అందిన కాడికి దోచుకుని దాచుకుని అధికారం పోతే అవతల పార్టీ వారు ఫలానా వారిని పార్టీలోకి చేర్చుకుందామ లేదా అన్న ఆలోచన చేసే లోపే అబ్బే అదేమిటండి మేము ఆ ప్రభుత్వం లో పూర్తిగా నష్టపోయాం ప్రజా సేవ కు తావే లేదక్కడ ప్రభుత్వం ఉంటే ఇలానే ఉండాలి ఆ పార్టీ లో ఉంటే అక్రమ కట్టడాలు కట్టే వారు అర్ధ రూపాయి ఇవ్వరు ఈ పార్టీ లో ఉంటే ప్రజలు మళ్లీ ఆదరించిన ఆదరించక పోయిన అవినీతి అధికారులు ఎలాగూ ఉన్నారు కాబట్టి ఇక జీవితంలో ఇలాంటి అవకాశం వస్తుందో లేదో అని అడక్కుండానే కండువా కప్పి ఆనాడు ఈనాడు ఏ ఇల్లు కట్టినా అది అక్రమమైనా సక్రమమైన సంచి నింపుకునే పనిలో ఉన్నారు గోడ మీది పిల్లి లాంటి నేటి డివిజన్ స్థాయి నాయకులు. ఇలా ఎందుకు అనాల్సి వస్తుందని అంటే కృష్ణుని అక్రమ లీలలు చూసి.

గత ప్రభుత్వం లో అడ్డగోలుగా దోచుకుని ఆఖరికి మీడియా పేరుతో వసూలు చేసి వారికి కూడా పంగనామాలు పెట్టి పెద్ద పెద్ద నీతి మాటలు చెప్పి పర్సు నింపుకుని పబ్బం గడుపుకున్న వారు కూడా కూటమి ప్రభుత్వంలో అక్రమ కట్టడాల వెనుక ఉండి అందిన కాడికి దోచుకుని దాచుకుంటూ అవినీతి అధికారుల అండ దండలతో అక్కడ చెలామణి అవుతున్న తీరు చూస్తే వీరేనా ప్రజాప్రతినిధులు అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి ప్రజాప్రతినిధి లాగా చెల్లుబాటు అయ్యే కూటమి నేత 45 డివిజన్ లో ఒక బహుళ అంతస్తుల నిర్మాణం జరుగుతుంటే అక్కడ నిర్మాణదారుణ్ణి ఆ బహుళ అంతస్తుల నిర్మాణం లో ఒక ప్లాట్ గిఫ్ట్ గా ఇవ్వమని కోరగా కంగుతిన్నాడట ఆ నిర్మాణ దారుడు.ఎందుకంటే నాడు వీరందరూ ఓకే పాఠశాల విద్యార్థులే.అదేనండి వైసీపీ బడి.

అయితే ఆ బడి లో ప్రస్తుతం చదువు కొనసాగించడం వీలుకాని పరిస్థితి. అదేమిటి అన్ని అనుమతులు ఉన్నాయి గా అంటే అబ్బే వాటితో మనకేంటి పని పాపకు ఒక ప్లాట్ ఇచ్చేస్తే ఓకే లేదంటే అనగానే నిర్మాణ దారుడు తక్కువ చదువు కోలేదు గా అక్కడ ప్లాట్స్ యజమానులను స్థానిక ఎమ్మెల్యే కు పిర్యాదు చేయించగా పరిస్థితి చక్కబడిందన్న ఆరోపణలు గుసగుసలు విమర్శలు అనేకం బాధితుల ద్వారా సమాచారం బైటికి వస్తోంది.

ఇక ఇలా వరుస అక్రమ కట్టడాలు జరుగుతున్నాయని ఓ అధికారిని ఆడగగా ఓ అద్భుత మైన సమాధానం చెప్పడం అది విని అచ్చర్యపోవడం ఒక బాగమైన దని చెప్పక తప్పడం లేదు.అదేమిటంటే 45 డివిజన్ కూటమి నేత అన్ని తీసుకుని ఒక నెల రోజులు అలా టైం పాస్ చేసి ఆపై అబ్బే అది ఇది అని దాటవేసి ఉండటం సహజమని చెప్పుకు రావడం జరిగింది.అయితే ఇన్ని రకాలగా కార్పొరేషన్ కు గండి కొడుతున్న అడిగే నాధుడు కరువయ్యారని చెప్పాల్సి రావడం సిగ్గుచేటు. స్థానికంగా ఉన్న ప్లానింగ్ సెక్రటరీ, ఇంచార్జ్ బిల్డింగ్ ఇన్స్పెక్టర్, టిపిఓ కృష్ణ గానం ఆస్వాదిస్తూ ఉండగా వీరందరిని కట్టడి చేసి కార్పొరేషన్ ఖజానాకు గండి పడకుండా చూడాల్సిన డీసీపీ బోస్ దండించ లేని స్థితిలో ఉన్నాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక సిటీ ప్లానర్ తమ సంచి నిండితే చాలులే అన్న ధోరణి లో ఉన్నాడనే బహిరంగ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం లో కొల్లగొడుతున్న ఈ అక్రమ కట్టడాల ను నియంత్రించే అధికారులు లేరా అన్నది ఇక్కడి ప్రశ్న

## ఏపీ, అమరావతి అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామిగా ఉంటుంది

మొదటిపేజీ తరువాయి

అలాగే పోర్టులు, గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ టెక్నాలజీ, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో పెట్టుబడులతో పాటు భాగస్వామ్యాలకు ఉన్న అవకాశాలపై సీఎం చంద్రబాబుతో చర్చించినట్టు సింగపూర్ మంత్రి టాన్ సీ లెంగ్ స్పష్టం చేశారు. మరోవైపు 2014-2019లో చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధికి నాటి ప్రభుత్వంతో కలిసి పని చేశామని మాస్టర్ ప్లాన్ రూపకల్పన, నిర్మాణ సహకారాన్ని అందించినట్టు తన ట్వీట్ లో పేర్కొన్నారు. అమరావతిలో స్టార్టప్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు సింగపూర్ కంపెనీలు స్విస్ ఛాలెంజ్ విధానంలో టెండర్ కూడా దక్కించుకున్నాయని గుర్తు చేశారు. అయితే 2019లో ప్రభుత్వం మారిన తర్వాత ఈ సహకారం ఆగిపోయిందని అన్నారు. సింగపూర్ కన్సార్టియం కూడా అమరావతి ప్రాజెక్టు నుంచి బయటకు వచ్చేసిందని టాన్ సీ లెంగ్ తన ట్వీట్ లో పేర్కొన్నారు. మళ్లీ ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమై ఏపీ అభివృద్ధిపై చర్చించినట్టు ఆయన వెల్లడించారు. సీడ్ క్యాపిటల్ విషయంలో సింగపూర్ కన్సార్టియం పని చేయకున్నా.. ఏపీలో పట్టణాభివృద్ధి సహా వివిధ రంగాల్లో సాంకేతిక సహకారం అందించటంతో పాటు ప్రపంచ బ్యాంకు లాంటి భాగస్వాములతో కలిసి ఏపీ అభివృద్ధి ప్రణాళికల్లో కలిసి పని చేస్తామని టాన్ సీ లెంగ్ స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రుల బృందం సింగపూర్ పర్యటన ఫలప్రదం కావాలని కోరుకుంటున్నట్టు సింగపూర్ మంత్రి ట్వీట్ లో పేర్కొన్నారు.ఏపీ అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యం విలువైందివివిధ అభివృద్ధి ప్రాజెక్టుల్లో ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు సిద్ధమన్న సింగపూర్ మంత్రి టాన్సీ లెంగ్ ప్రకటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు ధన్యవాదాలు తెలియచేశారు. ఏపీ ప్రజల తరపున సింగపూర్ ప్రభుత్వానికి, ఆ దేశ మంత్రి టాన్ సీ లెంగ్ కు ఎక్స్ వేదికగా సీఎం కృతజ్ఞతలు తెలిపారు. ఏపీ సుస్థిరాభివృద్ధి కోసం ఏపీ ప్రభుత్వంతో భాగస్వామిగా ఉండడానికి సింగపూర్ ప్రభుత్వం ముందుకు రావడం సంతోష దాయకమని అన్నారు. వివిధ రంగాల్లో ఏపీ-సింగపూర్ కలిసి పని చేయడానికి టాన్ సీ లెంగ్ తో జరిపిన చర్చలు బాటలు వేశాయని సీఎం పేర్కొన్నారు. వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, ఉత్పాదక రంగం, రెన్యూవబుల్ ఎనర్జీ, పోర్టులు, డిజిటల్, ఇన్నోవేషన్, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో కలిసి పని చేసేందుకు ఈ చర్చలు దోహద పడతాయన్నారు. 90వ దశకం నుంచి సింగపూర్ ప్రభుత్వంతో తనకు సత్సంబంధాలు ఉన్నాయని తెలిపారు. ఏపీ అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యం చాలా విలువై నదని సీఎం తన ట్వీట్ లో పేర్కొన్నారు. ఏపీ అభివృద్ధి ప్రయాణంలో.. ఆధునిక మౌలిక వసతుల కల్పనలో సింగపూర్ ప్రభుత్వం నుంచి సహకారం ఆశిస్తున్నామని స్పష్టం చేశారు. కొన్ని పరిణామాల వల్ల సింగపూర్ భాగస్వామ్యంతో కలిసి చేస్తున్న ప్రయాణంలో ఇబ్బందులు ఎదురయ్యాయని సీఎం అన్నారు. ఏపీలో అద్భుతమైన ప్రజా తీర్పుతో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి సంకల్పం తీసుకున్నామన్నారు. స్వర్ణాంధ్ర-2047 సాధన దిశగా అడుగులు వేస్తున్నామని సీఎం వివరించారు. వివిధ రంగాల్లో సింగపూర్ దేశ విధానాలు ఎప్పుడూ స్ఫూర్తినిస్తూనే ఉంటాయని అన్నారు. పట్టణ, గ్రామీణాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం వేసుకున్న ప్రణాళికలకు సింగపూర్ తోడైతే ప్రజల ఆశలను నెరవేర్చగలమని సీఎం తన ట్వీట్ లో ఆకాంక్షించారు. పరస్పరం గౌరవించుకుంటూ వివిధ రంగాల్లో అభివృద్ధికి సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పని చేద్దామని సీఎం పేర్కొన్నారు.

## ఏనుగులు సంచరించే ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి

మొదటిపేజీ తరువాయి

గ్రామాలవారీగా వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి వాటికి ఎప్పటికప్పుడు ముందస్తు హెచ్చరికలు పంపించాలని ఆదేశించారు. ఏనుగుల కదలికలు, హెచ్చరిక సందేశాలు పంపించడాన్ని డి.ఎఫ్.ఓ. కార్యాలయాలు, పి.సి.సి.ఎఫ్. కార్యాలయం పర్యవేక్షించాలన్నారు. వీటితోపాటు ఏనుగుల గుంపు పొలాల మీదకి రాకుండా, అటవీ ప్రాంతంలోకి పంపించే చర్యలను పకడ్బందీగా చేపట్టాలని స్పష్టం చేశారు.ఇప్పటికే గజరాజుల బెడదను నివారించేందుకు కూటమి ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో కర్ణాటక సర్కార్‌తో మాట్లాడి 4 కుంకీ ఏనుగులను రాష్ట్రానికి తీసుకొచ్చింది. ప్రస్తుతం వాటికి శిక్షణ ఇస్తున్నారు. జనావాసాల్లోకి వచ్చేసి పెద్ద ఎత్తున పంటల విధ్వంసం, ప్రాణ, ఆస్తినష్టం కలిగిస్తున్న గజరాజుల గుంపును అటవీ ప్రాంతాల్లోకి తరిమికొట్ట గలిగేవి కుంకీ ఏనుగులు. ప్రత్యేకంగా శిక్షణ పొందినవాటిని కుంకీ ఏనుగులుగా పరిగణిస్తారు.అడవిలో తిరిగే గజరాజుల గుంపు నుంచి వేరుపడి ఒంటరైన, కొన్ని ప్రత్యేక లక్షణాలున్న ఏనుగులను గుర్తించి వాటిని బంధిస్తారు. ఇందుకోసం తక్కువ వయసున్న, మగ ఏనుగులనే ఎంపిక చేసుకుంటారు. బంధించి తీసుకొచ్చిన వాటిని శిక్షణ శిబిరాలకు తరలిస్తారు. అక్కడ ప్రత్యేక ఎన్‌క్లోజర్లలో వాటిని పెడతారు. తొలుత ఏనుగులను శాంతింపజేస్తారు. వాటి ప్రవర్తనను బట్టి నెమ్మదిగా శిక్షణ మొదలుపెడతారు. మొదట మావటీలు వాటికి చేరువై వివిధ రకాల సంకేతాల్ని వాటికి అలవాటు చేస్తారు. అలా అలవాటయ్యాక చిన్న చిన్న ఆదేశాలు ఇవ్వడం మొదలుపెడతారు. వాటిని పాటిస్తే చెరకు, బెల్లం అందిస్తూ మచ్చిక చేసుకుంటారు.క్రమంగా మావటీలకు, గజరాజులకు మధ్య అనుబంధం ఏర్పడుతుంది. ఆ తర్వాత కుంకీ ఏనుగులను ఎన్‌క్లోజర్ నుంచి బయటకు తెచ్చి అటవీ ప్రాంతాల్లోకి తీసుకెళ్తారు. అక్కడ అడవి ఏనుగులు వీటిని చూసి కలవరపడుతున్నాయా? లేదా? వాటి ప్రవర్తన ఎలా ఉంది? తదితర అంశాలు గమనించి వెనక్కి తీసుకొస్తారు. శిక్షణలో ఈ కీలక దశ దాటాక వాటిని ఒంటరిగా అడవిలో వదిలేస్తారు. తిరిగి వాటంతట అవే శిక్షణ శిబిరానికి వచ్చేస్తే అవి పూర్తిగా కుంకీ ఏనుగులుగా మారినట్లే. కేరళ, తమిళనాడు, కర్ణాటక,రాష్ట్రాల్లో కుంకీ ఏనుగుల శిక్షణ కేంద్రాలున్నాయి.

## అమ్మవారి ఉత్సవాలు అదరహో అనాలి

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ఇంద్రకీలాద్రిపై గతేడాది దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలు విజయవంతాన్ని స్ఫూర్తిగా తీసుకొని మరింత మిన్నగా సామాన్య భక్తులకు తొలి ప్రాధాన్యతనిస్తూ ప్రణాళిక ప్రకారం భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి సాంకేతికత, ఏఐ టూల్స్ అనుసంధానంతో భక్తులకు మధురానుభూతి కలిగించేలా ఈ ఏడాది దసరా ఉత్సవాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్వీ రాజశేఖరబాబులు తెలిపారు.సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 వరకు 11 రోజులపాటు జరగనున్న దసరా ఉత్సవాలపై కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధ్యక్షతన కలెక్టరేట్‌లో సమన్వయ శాఖల అధికారుల సమావేశం జరిగింది. జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల ఆలయ ఈవో వీకే శీనానాయక్ తదితరులు హాజరైన సమావేశంలో రెవెన్యూ, దేవాదాయ, పోలీస్, వీఎంసీ, పౌర సరఫరాలు, వైద్య ఆరోగ్యం, విద్యుత్, రవాణా, ఆర్ అండ్ బీ, సమాచార, పౌర సంబంధాలు తదితర శాఖల ఆధ్వర్యంలో చేపట్టాల్సిన పనులపై చర్చిం చారు. ప్రత్యేక పూజలు, ఉత్సవాలు, అమ్మవారి అలంకరణలు, భక్తుల క్యూలైన్లు, బ్యారికేడింగ్, ఆన్‌లైన్, కరెంట్ బుకింగ్ కౌంటర్లు, పార్కింగ్, మంచి నీటి సరఫరా, పారిశుద్ధ్యం, ఘాట్ల వద్ద షవర్ల ఏర్పాటు, భద్రతా వ్యవస్థ, ప్రసాదాల తయారీ, పంపిణీ, పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్, వైద్య శిబిరాలు, పాస్‌ల జారీ, సూచిక బోర్డుల ఏర్పాటు తదితరాలపై చర్చించి.. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై దిశానిర్దేశం చేశారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మీడియాతో మాట్లాడుతూ ఏటా దసరా ఉత్సవాలకు విజయవాడ వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతోందని.. ఈ ఏడాది రోజుకు దాదాపు లక్ష మంది భక్తులు అమ్మవారి దర్శనానికి వచ్చే అవకాశముందని.. అదేవిధంగా మూలా నక్షత్రం రోజున దాదాపు 1,50,000 నుంచి రెండు లక్షల వరకు భక్తులు రావొచ్చన్నారు. రాష్ట్రంతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి కూడా భక్తులు వస్తారని.. ఎంతమంది నగరానికి వచ్చినా ఎవరికీ ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. నిరంతర పర్యవేక్షణకు 24 గంటలూ సేవలందించే కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని.. ప్రతి శాఖ నుంచి ఒక అధికారి ఈ కంట్రోల్ రూమ్‌లో ఉంటారన్నారు. ఉత్సవాల రోజుల్లో ప్రత్యేక లక్ష కుంకుమార్చన, చండీహోమం తదితర విశేష పూజా కార్యక్రమాలకు వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయనున్నట్లు వెల్లడించారు. భక్తులకు కల్పించిన ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు ఫీడ్‌బ్యాక్ తీసుకోవడం జరుగుతుందన్నారు. క్యూ లైన్లు, లడ్డూ ప్రసాదం, అన్న ప్రసాదం, పారిశుద్ధ్యం, తాగునీరు.. ఇలా ప్రతి అంశంపైనా ప్రత్యేక దృష్టిపెట్ట నున్నట్లు తెలిపారు. దసరా ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్ నేపథ్యంలో అవసరం మేరకు ఇతర జిల్లాల సిబ్బంది సేవలను కూడా వినియోగించనున్నట్లు వెల్లడించారు. సమన్వయ శాఖల అధికారుల కీలక భాగస్వామ్యంతో దసరా ఉత్సవాలను వైభవంగా నిర్వ హించి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేందుకు సమష్టిగా కృషిచేయాల్సిన అవసరముందని, సెప్టెంబర్ 20 నాటికే అన్ని ఏర్పాట్లను పూర్తిచేసి, సర్వసన్నద్ధంగా ఉండాలని ఆయా శాఖల అధికారులకు కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

డ్రోన్లు, సీసీ కెమెరాలతో పటిష్ట పర్యవేక్షణ: సీపీ రాజశేఖరబాబుగతేడాది దసరా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించామని, ఆ సమయంలో గుర్తించిన చిన్నచిన్న లోపాలను సరిదిద్ది ఈ ఏడాది కూడా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గట్టి ఏర్పాట్లు చేసి విజయవంతం చేయనున్నట్లు సీపీ ఎస్వీ రాజశేఖరబాబు పేర్కొన్నారు. గతేడాది మూడు నాలుగు డ్రోన్లు మాత్రమే ఉన్నాయని.. ఈసారి 42 డ్రోన్లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా విజయవాడ కమిషనరేట్ పరిధిలో దాదాపు అయిదు వేల సీసీ కెమెరాలు ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ-డిప్లాయ్‌మెంట్ యాప్‌తో పాటు అస్త్రం ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ యాప్ వంటివి పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ట్రాఫిక్, పార్కింగ్ పరంగా ఇబ్బందిలేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. విజయవాడ ఉత్సవ్ కూడా జరగనున్న నేపథ్యంలో వచ్చే 50 రోజులుపాటు సమన్వయ సమావేశాలు, క్షేత్రస్థాయి సందర్శనలతో ఆధ్యాత్మిక వాతావరణంలో ఉత్సవాలను విజయవంతం చేసేందుకు కృషిచేయనున్నట్లు రాజశేఖరబాబు తెలిపారు.భక్తుల మనోభావాలకు అనుగుణంగా: ఈవో వీకే శీనానాయక్ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో కనకదుర్గమ్మ అమ్మవారి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రభుత్వ మార్గదర్శకాలు, కలెక్టర్ వారి నేతృత్వంలో అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి వీకే శీనానాయక్ తెలిపారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఉత్సవాల నిర్వహణకు సమన్వయ శాఖల అధికారులతో కలిసి కృషిచేయనున్నట్లు శీనా నాయక్ పేర్కొన్నారు. సమావేశంలో ఆలయ స్థానాచార్యులు వి.శివ ప్రసాద్ శర్మ, ప్రధాన అర్చకులు ఎల్.దుర్గాప్రసాద్, డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, డీసీపీ కేజీవీ సరిత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కాలుష్యరహిత హైదరాబాదే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

అవసరమైన నిధులు ఇప్పటికే విడుదల చేసినందున అక్కడ అక్కడ మెట్రో పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మెట్రో ఇతర ఫేజ్‌ల అనుమతులు, తదితర విషయాల్లో ఏమాత్రం జాప్యాన్ని సహించబోమని హెచ్చరించారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖతో సమన్వయం చేసుకుంటూ త్వరగా పనులు పట్టాలెక్కేలా చూడాలని అధికారులకు సూచించారు. ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్ పేట ఓఆర్ఆర్ వరకు ఎలివేటేడ్ కారిడార్ పనులు వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. మూసీ రివర్ ఫ్రంట్‌కు సంబంధించి హిమాయత్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు పనులు వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఓఆర్ఆర్ నుంచి మూసీ వైపు వచ్చే క్రమంలో కొత్వాల్‌గూడ జంక్షన్‌లో మూసీ రివర్ ఫ్రంట్‌కు ప్రతీకగా ఇండియా గేట్, గేట్ వే ఆఫ్ ఇండియా, చార్మినార్ లాంటి ఓ ల్యాండ్ మార్క్‌ను నిర్మించాలని సీఎం సూచించారు.

## విశాఖకు చెందిన మొల్లి శ్రీనివాసరావును వరించిన నేషనల్ అవార్డు

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



విశాఖ నగరానికి చెందిన ప్రముఖ సినీ సౌండ్ ఇంజనీర్, కలరిస్టు విభాగానికి చెందిన మొల్లి శ్రీనివాసరావుకు మందార కన్నడ సినిమాకు గాను ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ ఆఫ్ హైదరాబాద్ చార్మినార్ 20 25, యూనివర్సల్ ఫిలిం మేకర్స్, జెనిసిస్ అల్టిమా దుబాయ్ డ్రీమ్ మేకర్స్ ప్రొడక్షన్స్ సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్ లో నిర్వహించిన ఫిలిం ఫెస్టివల్ కార్యక్రమంలో మొల్లి శ్రీనివాసరావుకు అవార్డు ఇవ్వడం జరిగింది. ఈ అవార్డును ప్రముఖ డైరెక్టర్ ప్రొడ్యూసర్ యాక్టర్ అయినటువంటి తనుశ్రీ బి వి, ప్రముఖ కన్నడ డైరెక్టర్ ప్రొడ్యూసర్ అయినటువంటి అజయ్ కుమార్ ఏ జే, ప్రముఖ కన్నడ డైరెక్టర్ సాయి ప్రకాష్, ప్రొడ్యూసర్ డైరెక్టర్ టి రామ సత్యనారాయణ చేతుల మీదగా ఈ అవార్డును తీసుకోవడం జరిగింది. ఇకపోతే సినిమా కథ విషయానికి వస్తే ప్రస్తుత సమాజంలో మైనర్ బాలికలు పైన జరుగుతున్నటువంటి అత్యాచారాలు వేధింపులు వాటిని తట్టుకొని వారు ఎలా ఉన్నత శిఖరాలకు ఎదిగారని అంశం మీద కథ మొత్తం ఆధారపడి ఉంటుంది ప్రస్తుత సమాజానికి ఇది ఒక దిక్సూచి లాగా మెసేజ్ లాగా పని చేస్తుందని పలువురు సినీ ప్రముఖులు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాలకు చెందిన నటీనటులు, డైరెక్టర్లు, ప్రొడ్యూసర్లు, టెక్నీషియన్ లు పాల్గొన్నారు

## బాబు మోసాలపై ఇంటింటా చర్చ జరగాలి
### విజయవంతంగా 42వ వార్డులో బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ
### మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏడాదిన్నరగా చేస్తున్న మోసం, దగా పై ప్రతిచోట ప్రజల్లో చర్చ జరగాల్సిన అవసరం ఉందనీ వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు కేకే రాజు అన్నారు. దక్షిణ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్సిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ అధ్యక్షతన, 42వ వార్డు బీశెట్టి ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం న్యూ కాలనీ సుబ్బలక్ష్మి కళ్యాణమండపంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేకే రాజు హాజరై మాట్లాడుతూ జగనన్న కన్నా రెట్టింపు పథకాలు ఇస్తామని గత ప్రజలను ఆశవాదినీ అవకాశంగా చేసుకొని కూటమి ప్రభుత్వం 18 నెలల పాలనను పూర్తిగా భ్రష్టు పట్టించిందని దుయ్యబట్టారు. 18 నెలల మహిళల నుండి 50 ఏళ్లు నిండిన అక్క చెల్లెమ్మల వరకు హామీలు ఇచ్చి మోసం చేసిన ఘనుడు చంద్రబాబు అన్నారు. మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే హామీలపై తొలి సంతకం చేసిన జగన్మోహన్ రెడ్డికి, 18 నెలలు దాటిన సూపర్ సిక్స్ లో ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయకుండా నిస్సిగ్గుగా అబద్దాలతో ప్రశ్నిస్తున్న వైఎస్ఆర్సిపి నాయకులపై చర్యలు చేయడం దుర్మార్గమన్నారు. పథకాలకు కేరాఫ్ అడ్రస్ జగన్మోహన్ రెడ్డి అని, ప్రజల సంక్షేమం పథకాలు అంటే కేవలం జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ మాత్రమే గుర్తుకు వస్తారన్నారు. తల్లికి వందనం కి బ్రాండ్ అంబాసిడర్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. అలాంటి ఒక్క పథకమైన మీరు 40 ఏళ్ల మీ రాజకీయ చరిత్రలో పెట్టగలిగారా అని వాసుపల్లి ప్రశ్నించారు. టెండర్లు పిలిస్తే భారీ కంపెనీలు వస్తాయని, అలా కాకుండా లూలు కంపెనీకి ఎకరానికి రూపాయి చొప్పున ప్రభుత్వ స్థలాన్ని ధారాధత్తం చేయడం ఆంధ్రప్రదేశ్ ను లూటీ చేయడమేనని విమర్శించారు. వార్డు అధ్యక్షుడు బీశెట్టి ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు కేకే రాజు, తమ అధినేత వాసుపల్లి సమన్వయంతో తమని ముందుకు తీసుకువెళ్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. నార్త్ సౌత్ కూడా కలిసికట్టుగా విశాఖ జిల్లాలో ఉన్న నియోజకవర్గాలన్నీ ఈసారి వైయస్సార్సీపి కైవసం చేసుకుంటుందని బీశెట్టి ప్రసాద్ సభాముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రామానంద్, బీసీ సెల్ అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్, ఉత్తర నియోజకవర్గం, దక్షిణ నియోజకవర్గం సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, 42వ వార్డు స్థానికులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీసీబీ చైర్మన్ గా జే.వి.సత్యనారాయణ మూర్తి
### వైస్ చైర్మన్ గా చలసాని రాఘవేంద్రరావు డైరెక్టర్లుగా 19 మంది ఎన్నిక

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



సహకార రంగంలో విశాఖకు గుర్తింపును తీసుకొని వచ్చిన 110 సంవత్సరాల విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు ఛైర్మన్, వైస్-ఛైర్మన్లుగా జె.వి.సత్యనారాయణ మూర్తి, చలసాని రాఘవేంద్రరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నేడు దేశంలో పనిచేస్తున్న 1472 సహకార అర్బన్ బ్యాంకులలో విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు దక్షిణ భారతదేశంలోనే అతి పెద్ద అర్బన్ బ్యాంకు కాగా, దేశంలోని అర్బన్ బ్యాంకులలో ఆర్థిక కార్యకలాపాల రీత్యా మొదటి 10-15 స్థానాలలో నిలిచింది. రాష్ట్ర విభజన అనంతరం హైదరాబాద్ నగరంలోనూ బ్రాంచిలు కలిగి ఉండడంతో బహుళ రాష్ట్రాల సహకార సంఘంగా మార్పు చెంది రెండు తెలుగు రాష్ట్రాలలోని ప్రజలకు సహకార సేవలను అందిస్తున్నది. 1.12 లక్షల మంది షేరుహోల్డర్లు రూ.400 కోట్ల షేరుధనం కలిగి వుండి సైతం ఎటువంటి వివాదాలకు అవకాశం లేకుండా పాలకవర్గ ఎన్నికలు మూడు దశాబ్దాలుగా ఏకగ్రీవంగా జరగడం బ్యాంకు ప్రత్యేకతగా చెప్పవచ్చును.రాజ్యాంగానికి అనుగుణంగా కేంద్రప్రభుత్వం నియమించిన సహకార ఎన్నికల అథారిటీ విశాఖ జిల్లా కలెక్టర్ ను ఎన్నికల అధికారిగా నియమించడంతో జూన్ 16న ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేశారు. ఆ నోటిఫికేషను అనుసరించి సహకార శాఖ అధికారుల ద్వారా నామినేషన్లు స్వీకరించారు. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం అన్ని కేటగిరీలకు సంబంధించి 21 మంది మాత్రమే పోటీలో ఉండడంతో వారంతా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జూలై 25న ప్రకటించారు. చైర్మన్, వైస్-ఛైర్మన్ ఎన్నికను మంగళవారం నిర్వహించగా జె.వి. సత్యనారాయణ మూర్తి ఛైర్మన్ గాను, చలసాని రాఘవేంద్రరావు వైస్-ఛైర్మన్ గాను, డైరెక్టర్లు ప్రతిపాదించగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏకగ్రీవంగా ఎన్నికైన చైర్మన్, వైస్-ఛైర్మన్లతోపాటు డైరెక్టర్లును మాజీ చైర్మన్ మానం ఆంజనేయులు, ఉద్యోగుల సంఘం ప్రతినిధులు అభినందించారు. తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్న డైరెక్టర్లకు చైర్మన్, వైస్ చైర్మన్లు ధన్యవాదాలు తెలియజేశారు. తమపై పరిపూర్ణ విశ్వాసం ప్రకటించిన సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

2025-2030 మధ్యన బ్యాంకు డైరెక్టర్లుగా ఎన్నికైన 19 మంది పేర్లు.సూర్పనేని నాగభూషణ చౌదరి,ఎ.జె. స్టాలిన్ , వీరఘంట చంద్రశేఖర్ , గుళ్ళపల్లి జనార్ధనరావు, చెరువు ఆదినారాయణ శాస్త్రి, కండాపు ప్రసాదరావు, ఉప్పలపాటి పార్వతీ దేవి, చిన్నం కోటేశ్వరరావు, సాల్యం నారాయణ స్వామి, చెలికాని కృష్ణమోహనరావు, ఆచాళ్ళ రామకృష్ణారావు,ఈమని అవని, చుక్కపల్లి రామారావు, నన్నపనేని అంజయ్య, పులిగెడ్డ వెంకట నరసింహమూర్తి, జొన్నలగడ్డ ప్రసాద్ , పిడికిటి మల్లిఖార్జునరావు,కోగంటి శ్రీకాంత్ బాబు, కేసరి నిర్మల.

## కంది విత్తనాలమినికిట్స్ పంపిణీ

ప్రజా భూమి ముద్దనూరు



మండల పరిధిలోని బందలకుంట పంచాయితీ లో ఉన్న రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ అధికారి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ బసవయ్య రైతులకు ఉచిత ఉచిత చిరు సంచులను వ్యవసాయ అధికారి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ బసవయ్య రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ బందలకుంట పంచాయతీ పరిధిలో ఉన్నఅరవేటిపల్లె, బడుగువారిపల్లె ,గ్రామ రైతులకు జాతీయ ఆహార భద్రత పథకం క్రింద ఉచితంగా యల్.ఆర్.జి.52 కంది మి నికిట్స్ జొన్నలు, పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే కందులు,జొన్నలు, రాగులు మినుములు విత్తనాలను బయోమెట్రిక్ పద్ధతిలో డీ క్రిష్ యాప్ ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.రైతులు విత్తనాలు తమ పొలములో సాగు చేసి పంట నమోదు చేయించుకోవాలి అన్నారు.విత్తనాలు తీసుకున్న ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. రైతు సేవా కేంద్రం పరిధిలో ఉన్న 65 మంది రైతులకు నాలుగు కిలోల మినికిట్స్ విత్తనాలను ను పంపిణీ చేశారు.ఒకొక్క రైతుకు ఒక్కొక్క కిట్ చొప్పున 4 కిలోలను మినీ భస్తాను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వి ఏ ఏ కన్న, పకృతి వ్యవసాయ సిబ్బంది ముని భూపాలుడు,శ్రీదేవి,రమణయ్య,యమున, గ్రామ రైతులు పాల్గోన్నారు.

## గంజాయి ఇతర మత్తు పదర్థాలకు దూరంగా ఉండండి: ఏసీపీ టిడి ప్రసాద్

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:



ఎన్.టి.ఆర్.జిల్లానందు శాంతి భద్రతలు పరిరక్షణ చర్యలలో భాగంగా, సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, సామాన్య ప్రజానీకాన్ని ఇబ్బందులకు గురిచేసే వారిని గుర్తించే దిశగా ప్రజలకు మేమున్నాము అనే భరోసా ఇచ్చేందుకు నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఐ.పి.ఎస్., ఆదేశాల మేరకు డి.సి.పి. కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్. పర్యవేక్షణలో మహిళా పోలీస్ స్టేషన్ ఎ.సి.పి.టి.డి.ప్రసాద్ టూ టౌన్ ఇన్స్పెక్టర్ చిన్న కొండలరావు, మహిళా పి.ఎస్.ఇన్స్పెక్టర్ వాసవి మరియు ఈగల్ టీం వారి వారి సిబ్బందితో కలిసి కొత్త పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని జక్కంపూడి వై.ఎస్.ఆర్ కాలని లో పర్యటించినారు.ఈ నేపథ్యంలో అక్కడి ప్రజలతో ఎ.సి.పి. టి.డి.ప్రసాద్ మాట్లాడుతూ గంజాయి ఇతర మత్తు పదర్థాల వినియోగం వలన కలిగే అనర్థాల గురించి, సైబర్ నేరాల గురించి, మహిళలకు శక్తి యాప్ వలన ఉపయోగాల గురించి తెలియజేసి అవగాహన కల్పించడం జరిగింది. గంజాయి ఇతర మత్తు పదార్థాల అక్రమ రావణా చేసినా మరియు విక్రయించిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అటువంటి వారిపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని హెచ్చరిస్తూ వారికి మత్తు పథార్థాలను సేవించడం వలన కలిగే అనార్థాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా ఇంటర్ సెప్టర్ మరియు యాంటీ నార్కోటిక్ /ఈగల్ టీం బృంధాల వారు నగరంలోని వివిధ ప్రదేశాలలో తనిఖీలను నిర్వహించి 135 మంది వ్యక్తులకు కౌన్సిలింగ్ ఇవ్వడం మరియు వారిలో 75 మంది అనుమానిత వ్యక్తులను మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైజ్ ద్వారా తనిఖీ చేయగా ఇద్దరు అనుమానితులను గుర్తించి వారి సంబందిత పోలీసు స్టేషన్ లలో తదుపరి చర్య నిమిత్తం అప్పగించడం జరిగింది. ఓపెన్ ప్రదేశాలలో మధ్యం సేవించిన 36 మందిని అదుపులోనికి తీసుకుని తగు చర్య నిమిత్తం వారిని సంబంధిత పోలీసు స్టేషన్ వారికి అప్పగించడం జరిగింది. అనుమానిత 10 పాన్ షాప్స్/బడ్డీ కోట్లను తనిఖీ చేయడం జరిగింది. ఈ క్రమంలో లేడీస్ హాస్టల్స్ సమీపంలలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిద్దాం
### సమన్వయ శాఖల అధికారులు ఏర్పాట్లను పూర్తిచేయండి
### జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ ప్రజా భూమి ప్రతినిధి



రాష్ట్రస్థాయి 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ప్రణాళిక ప్రకారం త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు-2025కు చేయాల్సిన ఏర్పాట్లపై కలెక్టర్లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి మంగళవారం కలెక్టరేట్లో సమన్వయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ రాష్ట్రస్థాయి వేడుకల నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. గౌరవ ముఖ్యమంత్రి, గౌరవ గవర్నర్, గౌరవ ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో పాటు దాదాపు అయిదువేల మంది విద్యార్థినీ విద్యార్థులు వేడుకల్లో పాల్గొననున్నారని తెలిపారు. చిన్నారులకు అవసరమైన అల్పాహారం, తాగునీరు వంటివి అందించేలా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాంగణంలో నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా విద్యుత్ శాఖాధికారులు జనరేటర్లను ఏర్పాటు చేయాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ అత్యవసర మందులతో ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. వేడుకలను ప్రత్యక్ష ప్రసారం చేయడంతో పాటు పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్కు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సమాచార శాఖ అధికారులకు సూచించారు. రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, ఆర్ అండ్ బీ, ట్రాన్స్కో, అగ్నిమాపక, ఏపీఎస్ఆర్టీసీ, వైద్య ఆరోగ్యం, పౌర సరఫరాలు, ఉద్యాన తదితర శాఖల అధికారులు సమన్వయంతో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సాధారణ పరిపాలన శాఖ ప్రోటోకాల్ ప్రకారం కేటాయించిన గ్యాలరీల వారీగా పాస్లను జారీచేయాలన్నారు. రిహార్సల్స్ నిర్వహించే నాటికి పూర్తిస్థాయి ఏర్పాట్లతో ప్రాంగణాన్ని సిద్ధంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.సమావేశంలో డీసీపీ కేజీవీ సరిత, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, డీఎంహెచ్వో డా. ఎం.సుహాసిని, పౌర సరఫరాల అధికారి ఎ.పాపారావు, ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు

## రోగులకు మౌలిక సదుపాయాలుపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి
### డాక్టర్ కే వెంకటేశ్వరరావు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



రాష్ట్ర వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు, జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. కె. వెంకటేశ్వరరావు మంగళవారం రాజమహేంద్రవరం నగరంలోని ఎ ఆర్ టీ మరియు సరోగసీ సేవలు అందిస్తున్న ఆసుపత్రిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎ ఆర్ టీ (అసిస్టెడ్ రీప్రడక్టివ్ టెక్నాలజీ ), ఐవీఎఫ్ (ఇన్ విట్రో ఫర్టిలైజషన్ ) కేంద్రాల్లో నిబంధనలకు అనుగుణంగా సేవలు అందుతున్నాయా అన్న విషయంపై సమగ్ర తనిఖీ ఆయన నిర్వహించారు. తనిఖీ సందర్భంగా కేంద్రంలోని మౌలిక సదుపాయాలు, అర్హత కలిగిన వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారా, పేషెంట్ ఒప్పంద పత్రాలు (కాన్సెంట్ ఫారాలు), సరోగసీకి సంబంధించిన న్యాయపరమైన ధ్రువీకరణ పత్రాలు మరియు అవసరమైన సర్టిఫికెట్లు పూర్తి స్థాయిలో ఉన్నాయా వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. సంబంధిత డాక్యుమెంటేషన్ను సక్రమంగా నమోదు చేసి, అవసరమైన సూచనలు అందజేశారు. ఈ తనిఖీ ప్రజారోగ్యం, మానవ హక్కుల పరిరక్షణ దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలలో భాగమని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి తనిఖీలు మరింతగా కొనసాగాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డా. రాజీవ్, డిప్యూటీ డెమో సత్య కుమార్ నల్లూరి , రాజు తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రైతాంగానికి సాగునీరు అందించిన ప్రజా ప్రతినిధులతో పాటు అధికారుల అందరికీ కృతజ్ఞతలు
### ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు అయిన గొల్లపల్లి నరసింహమూర్తి అలియాస్ బుజ్జి

ప్రజా భూమి ప్రతినిధి
ఏలేశ్వరం



వర్షా బావ ప్రభావంతో ఏలేశ్వరం మండలంలోని ప్రాంతాలలో ఇంకా ఖరీఫ్ ఉడుపులు జరగనందున రైతాంగం ఆందోళన చెందు తుంది. దీనితో ఉన్నతాధి కారులతో చర్చించి మండలం లోని పలు ప్రాంతాలకు సాగునీరు అందించే విధంగా కాకినాడ జిల్లా ఎంపీపీల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు అయిన గొల్లపల్లి నరసింహమూర్తి అలియాస్ బుజ్జి మంగళవారం పెద్దనాపల్లి గ్రామంలో పుష్కరాలు లిఫ్ట్ ద్వారా సాగు నీటిని రైతులకు విడుదల చేశారు. ఈ సందర్భంగా గొల్లపల్లి మాట్లాడుతూ పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా ఇంజినీరింగ్ అధికారులు సత్వర చర్యలు చేపట్టినందుకు రైతాంగమంతా కృతజ్ఞతలు తెలుపుతున్నారని తెలిపారు. జూలై మాసం అవుతున్న ఏలేశ్వరం మండలంలో సరైన వర్షాలు లేక ఊడ్పులు జరగలేదని గొల్లపల్లి నరసింహమూర్తి వెల్లడించారు.



దీంతో తాను జిల్లా ఉన్నతాధికారులతోనూ స్థానిక శాసనసభ్యులతోనూ రైతాంగ పరిస్థితిని తెలియజేసి ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కృషితో రైజంగానికి పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా ఇంజినీరింగ్ అధికారుల సహకారంతో సాగునీటికి కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు నీటిని విడుదల చేయడం జరిగిందన్నారు. రైతాంగం తరపున ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ తో పాటు ఉన్నతాధికారులకు ఇంజనీరింగ్ అధికారులకు ఈ సందర్భంగా గొల్లపల్లి నరసింహమూర్తి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు రైతులు ప్రజలు పాల్గొన్నారు

## కాల్ మనీ గ్యాంగులపై కఠిన చర్యలు తీసుకోవాలి: పరిటాల శ్రీరామ్

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



కాల్ మనీ గ్యాంగులపై పోలీసులు ఉక్కుపాదం మోపాలని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. ఇటీవల కాల్ మనీ గ్యాంగ్ దాడికి గురైన పట్టణంలోని శాంతినగర్ కు చెందిన రమణ కుటుంబాన్ని శ్రీరామ్ పరామర్శించారు. తదుపరివారు నేరుగా వారి ఇంటికి వెళ్లి అసలు ఏం జరిగిందన్నది తెలుసుకున్నారు. అప్పు ఎంత తీసుకున్నారు? ఎవరి వద్ద తీసుకున్నారు? వడ్డీ ఎంత? ఇలాంటి వాటిపై ఆరా తీశారు. గతంలో కూడా ఇలానే దాడులు జరిగాయని రమణతోపాటు ఆయన భార్య భారతి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.పిల్లలు ఉన్నారు,మహిళలు ఉన్నారని చూడకుండా దాడి చేశారని వాపోయారు. అయితే ఇలాంటి వేధింపులపై మీరు ముందే ఫిర్యాదు చేసి ఉంటే బాగుండేదని శ్రీరామ్ అన్నారు. ధర్మవరంలో కాల్ మనీ గ్యాంగుల బాధితులు ఎవరైనా ఉంటే ధైర్యంగా ముందుకు రావాలని శ్రీరామ్ పిలుపునిచ్చారు. ఇలాంటివారు ఏ పార్టీలో ఉన్నా సరే ఉపేక్షించకుండా చర్యలు తీసుకోవాల్సిందేనన్నారు.ఈ విషయంలో తెలుగుదేశం పార్టీ బాధితుల పక్షాన అండగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు.ప్రజలు ఎవరు ఇలాంటి ప్రైవేట్ అప్పుల జోలికి వెళ్ళవద్దని,వారి వేధింపులు తట్టుకోలేక క్షణికావేశంతో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు.ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకొస్తే పోలీసుల ద్వారా వారిపై కఠిన చర్యలు తీసుకునేలా చూస్తామని శ్రీరామ్ స్పష్టం చేశారు.

## అరకటివేముల గ్రామంలో పొలం పిలుస్తోంది వ్యవసాయ సంచాలకులు రవి.

ప్రజాభూమి ,పుట్లూరు.

వ్యవసాయ సంచాలకులు రవి ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ లో అమలు అవుతున్న పథకాలు అన్నదాత సుఖీభవ, సిహెచ్ సి డ్రోన్, కౌలు రైతు గుర్తింపు కార్డులు తదితర అంశాలు గురించి తెలియజేసారు.అలాగే మొక్కజొన్న పంటను పరిశీలించీ ప్రతి 11మొక్కజొన్న వరుసలకు 1 సాలు కంది సాగుచేయడం లాభదాయకం అని రైతులకు సూచించారు. అలాగే పంట వేసిన ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని శ్రీమతి కాత్యాయిని , ఆత్మా బీటీఎం చంద్ర శేఖర్ రెడ్డి, ఏటీఎం హిమబిందు, గౌతం, హెచ్ ఈ ఓ రామాంజీ ,రైతు సేవా కేంద్రం సిబ్బంది రష్మిత, సుమతి, సుధ మరియు రైతులు పాల్గొన్నారు.



## ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



జిల్లా కేంద్రమైన ఏలూరు కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల గోడౌన్ ను మంగళవారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తనిఖీ చేశారు. ఈవిఎం గోడౌన్ వద్ద సిసి కెమేరాలతో చేసిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం పరిశీలన రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎం గోడౌన్ తనిఖిలో భాగంగా ఈవిఎం గోడౌన్ కు వేసిన భద్రతా సీళ్లు, సిసి కెమెరాలు పనితీరు, అగ్నిమాపక దళ పరికరాలు,మొదలైనవి పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవిఎం గోడౌన్ కు పటిష్ట భద్రత కల్పించామన్నారు. ఎప్పటికప్పుడు గౌడౌన్ క్షుణంగా తనిఖీ చేసి ఎన్నికల సంఘానికి నివేదిక పంపిస్తున్నామని తెలిపారు. ఈవిఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు,కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ చల్లన్న దొర, ఇతర సిబ్బంది ఉన్నారు.

## ముమ్మరం గా సాగుతున్న ఆడమిల్లి వంతెన డైవర్షన్ పనులు

### అడమిల్లి శాశ్వత వంతేన నిర్మాణానికి 1కోటి 32 లక్షలు మంజూరు

### తాత్కాలిక దారి మల్లింపుకు రు. 18 లక్షలు మంజూరు,

ప్రజా భూమి, కామవరపుకోట



ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఏలూరు– జంగారెడ్డిగూడెం మధ్య అడమిల్లి వద్ద కూలిపోయిన వంతెన నిర్మాణానికి చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు ఈ మేరకు ప్రభుత్వం నుండి వంతెన నిర్మాణానికి 1 కోటి 32 లక్షలు మరియు తాత్కాలిక దారి మల్లింపు వంతెనకు 18 లక్షలు మంజూరు చేయించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వంతెన నిర్మాణానికి మీద బ్రిడ్జ్ డైవర్షన్ పనులు చేపట్టడానికి అడ్డుగా ఉన్న 11 కెవి ట్రాన్స్ఫార్మర్, లైన్ లు బదలాయింపు జరిగింది, అడ్డు గా ఉన్న 33 కెవి లైన్ జరపాలంటే ముందుగా ఎలక్ట్రికల్ మరియు ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ వారికీ శుక్రవారం వరకు సమయం పడుతుంది, ట్రాన్స్ఫార్మర్ శుక్రవారం వేరే చోటుకు కదిలించి వచ్చే బుధవారం నాటికి ఆడమిల్లి బ్రిడ్జి డైవర్షన్ పనులు పూర్తి చేస్తామని ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చేస్తామని శాసనసభ్యులు తెలిపారు.

## క్రైస్తవులపై దాడులను అరికట్టాలి.

### - పాస్టర్ల అభివృద్ధి సంక్షేమం గౌరవ వేతనం అందేలా చూడాలి

### - ఆలిండియా పాస్టర్ ఫెడరేషన్ సమావేశం

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి





ఆల్ ఇండియా పాస్టర్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సంఘ కార్యదర్శి జీవన్ కుమార్ మాట్లాడుతూ ఆల్ ఇండియా పాస్టర్స్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ రె " రెబ్బా. ఇమ్మానియేల్, జనరల్ సెక్రటరీగా టి జీవన్ కుమార్, నేషనల్ ట్రెజరర్ఎన్ సాల్మన్ బాధ్యతలు తీసుకున్నామని తెలిపారు. పాస్టర్లకు గౌరవేతనం అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని,సేవా ఆధ్యాత్మిక ప్రేమను పెంపొందించేందుకు మా పాస్టర్లు చేస్తున్న సేవను గుర్తించాలని మత విద్వేషాలకు వెళ్లకుండా ప్రభుత్వాల సైతం తమ పాస్టర్లను గౌరవించాలని అలాగే క్రైస్తవ్యం అంటే మతం కాదని క్రైస్తవ్యం ఒక మార్గం అని తెలిపారు. ఆల్ ఇండియా పాస్టర్ ఫెడరేషన్ చైర్మన్ గాబ్రియేలు,ఆల్ ఇండియా ఫెడరేషన్ కార్యదర్శి జీవన్ కుమార్ అన్నారు. ఆల్ ఇండియా పాస్టర్ ఫెడరేషన్ కార్యక్రమానికి మాజీ ఐపిఎస్ అదికారి కూచిపూడి బాబురావు,రాష్ట్ర మాజీ హోం మంత్రి తానేటి వనిత, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఐ ఆర్ ఎస్ విజయకుమార్ , జనసేన నాయకులు రెడ్డి. అప్పలనాయుడు, వివిధ రాష్ట్రాల పాస్టర్లు పలువురు ప్రముఖుల ఆధ్వర్యంలో ఆల్ ఇండియా పాస్టర్స్ ఫెడరేషన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు మాట్లాడారు. ప్రభుత్వాలు సైతం తమకు సహకారం అందించాలని తాము ప్రేమను ఆధ్యాత్మికత మాత్రమే పెంపొందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు తో పాటు రాష్ట్రవ్యాప్తంగా దైవజనులు పాస్టర్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## వానరం మృతి బాధాకరం

### - బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలో వానరం మృతి చెందడం బాధాకరం అని బీజేపీ గాలి హరిప్రసాద్ అన్నారు. ఈ మేరకు స్థానిక సాయిబాబా ఆలయంలో ప్రమాదవ శాత్తు మృతి చెందిన గంద్రంగి జాతికి చెందిన వానరంనకు స్థానికులతో కలసి పూలమాల వేసి నివాళులు అర్పించి,పూజలు నిర్వహించి అంత్యక్రియలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అరుదుగా కనిపించే గంద్రంగి జాతి కి చెందిన వానరులు చాలా కాలం తరువాత వేంపల్లి కి వచ్చి మనుషులు ఇచ్చే ఆహార పదార్థాలను తీసుకొని వారితో ఎంతో సక్యత తో మెలిగేవి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో మణిగోపాల్ రెడ్డి, శ్రీనివాసులు, శివయ్య, తదితరులు పాల్గొన్నారు

## పోలవరం ముంపులో ఉన్న రైతులకు కూడా అన్నదాత సుఖీభవ వర్తింపు చెయ్యాలి

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



అన్నదాత సుఖీభవ ఆగస్టు రెండో తారీఖున కేంద్ర ప్రభుత్వం 2వేల రూపాయలు, అలాగే రాష్ట్ర ప్రభుత్వం 5వేల రూపాయలు మొత్తం కలిపి 7వేల రూపాయలను రైతు ఖాతాలోకి ప్రభుత్వం వేస్తామంటున్నారు, మరి పోలవరం ముంపులో ఉన్న రైతులకు కూడా అన్నదాత సుఖీభవ వర్తింపు చెయ్యాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను చిన్నమట్టపల్లి సర్పంచ్ పిట్ట రామారావు, పిసా ఉపా అధ్యక్షుడు కోటం జయరాజు కోరారు. అలాగే అధికారులు కూడా దీని మీద దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ నీ, చింతూరు ఐటిడిఎ పిఓ ని కోరుతున్నామని, ఎందుకంటే పోలవరం ముంపు బాధితులకు ఆరు ఎకరాల పాతిక సెంట్లు భూమికి భూమి ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతుంది, అలాంటప్పుడు ముంపులో ఉన్న రైతులకి ఆరు ఎకరాల పాతిక సెంట్లు భూమి ఉన్నది కనుక ఆ రైతులకు కూడా అన్నదాత సుఖీభవ వచ్చేటట్టుగా చూడగలరని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాంమని, ఎందుకంటే ఈ ప్రాంతం నుంచి వెళ్లేదాకా ఈ పథకం వర్తింపు చెయ్యాలని కోరుతున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో మడివి బాలరాజు, కట్టి రామారావు, సోడి రామారావు, పిట్ట రాముడు, సోడి రాముడు, పిట్ట బజార్, పాయం సత్యనారాయణ మడివి దుర్గారావు కట్టి రాజులు, కోటం పాండురాజు, సవలం దుర్గాప్రసాద్, ఉయక లక్ష్మణరావు, పిట్ట శేఖర్, మడివి నాగరాజు, ఎం నగేశ్, సోడి రవి తదితరులు పాల్గొన్నారు.

## 21, 22 వ డివిజన్ కు నూతన కమిటీలు నియామకం..

### ఏలూరులో జనసేన పార్టీకి కొత్త ఉత్సాహం నింపిన 21, 22 వ డివిజన్ కమిటీలు..

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి




నగర రాజకీయాల్లో ఊపును తీసుకురావాలన్న సంకల్పంతో జనసేన పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. ఏలూరు నగరంలోని 21వ, 22వ డివిజన్లకు మంగళవారం నూతన కమిటీలను పార్టీ అధికారికంగా ప్రకటించింది. ఈ నియామకాలు ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు ఆదేశాల మేరకు చేపట్టినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. 21వ డివిజన్ కమిటీకి ఇల్లా శ్రీనివాస్ ను ఇన్చార్జిగా, నరహరి శెట్టి సోమేశ్వర రావును అధ్యక్షుడిగా, 22వ డివిజన్ కు కన్న వరప్రసాద్ ను డివిజన్ ఇంచార్జీగా,తాడికొండ శ్రీనివాస్ ను అధ్యక్షుడిగా నియమించారు. ఈ రెండు కమిటీల నియామకాన్ని పార్టీ ఏక గ్రీవంగా ప్రకటించగా, అనంతరం వీరంకి పండు అధ్యక్షతన జనసేన పార్టీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జనసేన సీనియర్ నాయకులు నారా శేషు, క్లస్టర్ ఇంచార్జీ పేటేటి రామ ప్రసాద్, జిల్లా కార్యదర్శి కస్తూరి సాయి తేజస్విని, నాయకులు రెడ్డి గౌరీ శంకర్, సరిది రాజేష్, జనసేన రవి మరియు నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులు, డివిజన్ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ విజయాన్ని సాధించాలన్న లక్ష్యంతో కార్యాచరణ పై చర్చించారు. ఈ సంద ర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ "పార్టీ విజయానికి కార్యకర్తలే బలం. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్ళేందుకు ప్రతి నాయకుడు,కార్యకర్త కృషి చేయాలి. రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ప్రతీ డివిజన్ లో కమిటీలను ఏర్పాటు చేసి కార్యాచరణ అమలుకు సిద్ధం అవుతున్నాం" అని అన్నారు. బూత్ కమి టీలు,శిక్షణ శిబిరాలు, సేవా కార్యక్రమాలపై సమావేశంలో విశ్లేషణ నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ప్రచారం చేయాలని, యువతను ఆకర్షించేందుకు, సామాజిక మాధ్యమాలను, సమర్థంగా వినియోగించాలన్న సూచనలు గట్టిగా వినిపించాయి. ప్రజల్లో విశ్వాసం సంపాదించడమే అసలైన రాజకీయ విజయమని రెడ్డి అప్పల నాయుడు స్పష్టం చేశారు. ఈ సమావేశం ద్వారా జనసేన పార్టీ ఏలూరు రాజకీయ రంగంలో మరింత బలోపేతమవుతుందన్న సంకేతాన్ని ఇచ్చిందని నాయకులు వ్యాఖ్యానించారు.

## పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అందించండి: ఎంఈఓ ప్రశాంత్ కుమార్

ప్రజా భూమి, కామవరపుకోట





విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలని కామవరపుకోట విద్యాశాఖ అధికారి 2 సిహెచ్ ప్రశాంత్ కుమార్ అన్నారు. కామవరపుకోట హైస్కూల్లో మధ్యాహ్న భోజనం లో తుప్పుపట్టిన పురుగులు ఉన్న బియ్యంతో అన్నం వండుతున్నారని రేషన్ బియ్యంతో భోజనం వండుతున్నారని విద్యార్థుల నుంచి ఆరోపణలు వచ్చేయని ఎస్ ఎం సీ ఛైర్మన్ డాన్ బొబ్బిలి దివాకర్, గంటా గోపీ ఆధ్వర్యంలో తనిఖీలుపరిస్థితి ఘోరం ఎలుక పెంట, పురుగులు పట్టిన బియ్యం.. రేషన్ బియ్యంతోనే నాలుగు రోజులుగా భోజనం వండుతున్నట్టు విద్యార్థుల నుంచి ఆరోపణలు చేశారు. సుమారు 300 మంది విద్యార్థులు ఇళ్ల నుంచే లంచ్ బాక్స్ తెచ్చుకుంటున్నారు. ఎంఈవో 2 ప్రశాంత్ వచ్చి తనిఖీ చేసి ఇన్‌చార్జ్ హెచ్ ఎం గస్‌బాబుకు ఆ బియ్యం వాడవద్దని సన్నబియ్యమే వాడమని చెప్పారు.

### ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు గస్ బాబు వివరణ

జిల్లా ఉన్నతాధికారులు ఆదేశానుసారం ఆగస్టు, సెప్టెంబర్ కు పాత బిర్యాని వాడమని చెప్పారని ఆ విధంగానే మధ్యాహ్న భోజన పథక కార్మికులకు సరుకులు అందజేస్తున్నామని ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు గసుబాబు చెప్పారు . కమిటీ సూచనలు మేరకు కొత్త బియ్యాన్ని నేటి నుండి వాడతామని, ఈ విషయాన్ని జిల్లా ఉన్నతాధికారులకు తెలియపరచమని ఆయన చెప్పారు. విద్యార్థిని విద్యార్థులు ఆరోగ్య దుష్ట తగు చర్యలు తీసుకుంటామని అని చెప్పారు. ఒకటి రెండు సంచులు తప్ప మిగిలిన బియ్యం ప్యాకెట్లు బియ్యం బాగానే ఉన్నాయని అని చెప్పారు.

## ఆదివాసీల అభ్యున్నతికి నూతన బాధ్యత - రాష్ట్ర గిరిజన సంక్షేమ కమిటీకి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఎంపిక

ప్రజా భూమి, కామవరపుకోట




పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు తాజాగా ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ తెగల (గిరిజన) సంక్షేమ కమిటీ సభ్యునిగా ప్రభుత్వం ద్వారా నియమితులయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "ఆదివాసీ సమాజ అభివృద్ధికి నేను నిరంతరం కట్టుబడిన వ్యక్తిని. ఈ పదవి నాకు వచ్చినది వ్యక్తిగత గౌరవంగా కాదు, బాధ్యతగా భావిస్తున్నాను. ఇది నా నియోజకవర్గం ప్రజల విజయం. రాష్ట్ర స్థాయిలో గిరిజనుల సమస్యలను, హక్కులను ప్రభుత్వానికి నేరుగా వినిపించే అవకాశం ఈ వేదిక ద్వారా లభించింది. ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో ఉపయోగించు కుంటాను. అందరికీ సమాన న్యాయం, సమగ్ర అభివృద్ధి కోసం పని చేస్తాను." అని అన్నారు. ఇప్పటివరకు పోలవరం నియోజకవర్గం లో గిరిజనుల కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేసిన చిర్రి బాలరాజుకి, ఈ పదవి రాష్ట్రంలోని ఆదివాసీ సమాజానికి ప్రాముఖ్యత కలిగించేలా ఉంది. ఈ నియామకం ఆయన సామాజిక చింతనకు మరో గుర్తింపుగా ఉందని తమ అభిప్రాయాన్ని పలువురు వ్యక్తం చేశారు .

## అన్నదాత సుఖీభవ సమస్యల పరిష్కారం కోసం0883- 2944455 గ్రివియన్స్ సెల్

### - కలెక్టర్ పి ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




అన్నదాత సుఖీభవ ఫిర్యాదుల పరిష్కారం కోసం మండల, డివిజన్, జిల్లా స్థాయిలలో గ్రీవెన్స్ సెల్‌లు ఏర్పాటు చేసారు. జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మంగళవారం బొమ్మూరు కలెక్టరేట్ వీడియో దృశ్య మాధ్యమ సమావేశ మందిరం లో అన్నదాత సుఖీభవ, తదితర అంశాలపై జిల్లా , డివిజన్ మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గృహ నిర్మాణం, కమాండ్ ఏరియా అభివృద్ధి, పి4 సర్వే, సంక్షేమ వసతి గృహాలు, తదితర అంశాల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, అన్నదాత సుఖీభవ ఫిర్యాదులపై చర్యలు తీసుకోవడం కోసం ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అనర్హులైన రైతుల ఫిర్యాదుల పరిష్కారానికి మండల, డివిజన్, జిల్లా స్థాయిలలో గ్రీవెన్స్ సెల్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. రైతులకు తిరస్కరణ కారణాలు వివరించి, సమస్య పరిష్కారంపై దృష్టి పెట్టాలన్నారు. జిల్లా గ్రీవెన్స్ సెల్ నంబర్: 0883-2944455 అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. అన్నదాత సుఖీభవ లబ్ధిదారుల వివరాలు ఆధార్ లింకింగ్ కీలకం అన్నారు. లబ్ధిదారుల ఖాతాల ఆధార్ లింకేజీ లేని కారణంగా డీబీటి జమ కాకపోతున్నందున, అన్ని ఖాతాలను ఆధార్‌తో అనుసంధానించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణ పురోగతిపై ప్రగతి సాధించలేని మండలాల్లో ఎంపీడీవోలు, గృహ నిర్మాణ అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గృహ నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారుల నుంచి అడ్వాన్స్‌డ్ నిధులను తిరిగి తీసుకునేలా చర్యలు సూచించారు. పి 4 బంగారు కుటుంబాలపై దృష్టి పెట్టాలని , సర్వే వేగవంతం చేయాలన్నారు. మార్గదర్శులు కేవలం ఆర్థికంగా కాకుండా బంగారు కుటుంబాలకు గుర్తించిన కుటుంబాల స్థితి గతుల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, విద్య, వైద్యం, ఉపాధి వంటి రంగాల్లో మార్పు తీసుకు రావాలన్నారు. ఆయా కుటుంబాల మెరుగైన స్థితి కోసం కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కోరారు.

కాడా పనుల పురోగతి పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కమాండ్ ఏరియా పనులపై కలెక్టర్ పి ప్రశాంతి సమీక్ష నిర్వహించారు. కాలువల పూడికతీత పనుల పురోగతిపై క్షేత్రస్థాయి నివేదిక కోరారు. వర్షాకాలంలో ముంపు నివారణకు వీటిపై ప్రత్యేక దృష్టి అవసరమన్నారు. ప్రతి శనివారం వసతి గృహాలను ఎంపీడీవోలు, తహసిల్దార్లు సందర్శించాలన్నారు. దోమల నివారణ చర్యలు, మెష్‌లు ఏర్పాటు వంటి వాటికి మండల ప్రజా పరిషత్, పంచాయతీ నిధుల నుంచి ఖర్చు చేయాలన్నారు. ఎస్ఓపీ ప్రకారం రీ సర్వే జరగాలని, అన్ని భూ యజమానులకు సమాచారం వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. పి.జి.ఆర్.ఎస్., సిసిఆర్సి రైతులకు సహాయం:అర్జీల పరిష్కారంపై స్పష్టత అవసరం. సిసిఆర్సి కార్డుదారులైన కౌలురైతులకు బ్యాంకుల ద్వారా రుణాల ప్రాప్తిని నిర్ధారించాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు, డిఆర్ఓ టి. సీతారామమూర్తి, హౌసింగ్ పీడీ ఎస్ భాస్కర్ రెడ్డి, సిపిఓ ఎల్ అప్పలకొండ, , ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ. బీవీ గిరి , జిల్లా సర్వే అధికారి బి లక్ష్మీనారాయణ, డ్వామా పిడి ఎమ్ నాగమల్లేశ్వర రావు, బీసీ సంక్షేమ అధికారి బి శశాంక, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, ఇతర జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్టల్లో నీళ్ల చారు రసంతో సరిపెడుతున్నారు

### (వైసిపి బిసి సెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల మరియదాసు)

ప్రజాభూమి, వి.ఆర్.పురం.




ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థులకు వడ్డించే మెనూ సక్రమంగా నిర్వహించట్లేదని, నీళ్ల చారు రసంతో సరిపెడుతున్నారని వైసీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల మరియా దాసు ఆరోపించారు. బీసీ సంఘం సమావేశం రేకపల్లి గ్రామం వద్ద పార్టీ మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వైసిపి బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల మరియదాసు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుండి హాస్టల్లో పాఠశాలల్లో వసతులు కరువయ్యాయని, కనీసం విద్యార్థులకు భోజన సదుపాయాలు సక్రమంగా లేవన్నారు. మెనూ సాట్ ప్రకారం భోజనం పెట్టడం లేదనీ, నీళ్ల చారు రసంతో సరిపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత వైసిపి ప్రభుత్వంలో హాస్టల్స్ స్కూల్స్ దేదీప్యమానంగా వెలిగాయనీ, కూటమి ప్రభుత్వంలో హాస్టలను అధోగతి పాలు చేశారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో 3700 సంక్షేమ హాస్టల్లో నాడు నేడు ద్వారా అభివృద్ధి చేశామన్నారు, మంచి భోజనం సక్రమమైన వసతులు కల్పించడంతో 99 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని అన్నారు. కూటమి ప్రభుత్వంలో విద్యార్థులు కలుషిత ఆహారం తిని ఆసుపత్రి పాలవుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో వసతులు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వానికి మాత్రం చీమకుట్టినట్టు కూడా లేదన్నారు. ప్రజా సంక్షేమం పక్కనపెట్టి అక్రమ అరెస్టులు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని, ప్రజలని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గ్రామాల్లో పల్లెల్లో వీధివీధిన మద్యం ఏరులై పారుతోందని బెల్ట్ షాపులు పుట్టగొడుగుల వెలిశాయనీ, కిరాణా షాపుల్లో పాన్ షాపుల్లో సంతల్లో సైతం మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో కూనవరం మండల మహిళా ఉపాధ్యక్షురాలు కొమ్మని సునీత, మాజీ బీసీ రాష్ట్ర డైరెక్టర్ దికొండ గంగాధర్, బొడ్డు సత్యనారాయణ, చామంతులు వెంకన్న, రేవు బాలరాజు, ముత్యాల గౌతం, ముంజపు రాము, వడ్డాణపు రాజారావు, చెవుడు బోయిన మధు, మోడం నరేష్, మాచర్ల గంగులు, చిక్కాల బాలు తదితరులు పాల్గొన్నారు.

# లిటిల్ స్టార్స్ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకి ఉచిత కంటి వైద్య శిబిరం సాల్మన్ రాజ్ ట్రస్ట్

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలోబొజ్జవాడ తోటలో ఉన్న లిటిల్ స్టార్స్ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గౌతమి నేత్రాలయ రాజమండ్రి అనుబంధ సంస్థ శ్రీ చరణ్ ప్రాథమిక కంటి ఆసుపత్రి వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం జరిగింది. ముఖ్య అతిథులుగా జనసేన నాయకులు కొత్తపల్లి బుజ్జి చేతులు మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ టీ కామేశ్వరరావు మాట్లాడుతూ లిటిల్ స్టార్స్ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ద్వారా అనేకమైన సామాజిక కార్యక్రమాలు చేస్తున్నామని అందులో భాగంగా పేద మధ్యతరగతి కుటుంబాలకు ఉచిత వైద్యం అందించాలని ఉద్దేశంతో ఈ ఉచిత వైద్య శిబిరం పెట్టడం జరిగిందని ఈ వైద్య శిబిరం గౌతమి నేత్రాలయ రాజమండ్రి అనుబంధ సంస్థ శ్రీ చరణ్ ప్రాథమిక కంటి ఆసుపత్రి వైద్యులు కిరణ్ ,ఉమమహేశ్వరి మరియు వారి బృందం సుమారు 200 మందికి పైబడి ప్రజలకు ఉచిత కంటి వైద్య సేవలు అందించాలని అవసరమైన వారికి ఉచితంగా ఐ డ్రాప్స్ మందులు పంపిణీ చేయడం జరిగిందని సుమారు 30 మంది కంటి ఆపరేషన్ చేయవలసి ఉన్న వ్యక్తులను గుర్తించి వారికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేయడానికి శ్రీ చరణ్ ప్రాథమిక కంటి ఆసుపత్రికి తీసుకెళ్లడం జరిగిందని ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి సహకరించిన ప్రతివారికి మరియు మీడియా మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ట్రెజరర్ టీ షాలేమ్ రాజు ట్రస్ట్ డైరెక్టర్ టి బ్యూలా గ్రేస్ ,ట్రస్ట్ సభ్యులు టీ రాధ ,కృపారాణి ,యం.ఏలీయా,మన ఊరు మన బాధ్యత అధ్యక్షులు కొండెపూడి శంకర్రావు ,మన ఊరు మన బాధ్యత సెక్రెటరీ అలవరపు నగేష్, ఆర్ఎస్ఎస్ నాయకులు పి రామచంద్రరావు, మీడియా ఇంచార్జ్ వి. స్టాలిన్ కుమార్,పాస్టర్. జి.పాల్ ప్రభాకర్ ,ట్రస్ట్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు

# అనఘా దత్తక్షేత్రంలో వందలాదిమంది భక్తుల ఏకకంఠంతో నారాయణుడి నారాయణీయం గురువార్ప పారాయణం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం శ్రీపాద వల్లభ అనఘా దత్తక్షేత్రం అగ్రహారంలో శ్రీ గణపతిసచ్చిదానంద ఆశ్రమము అవధూత దత్తపీఠాధిపతి జగద్గురు పరమపూజ్య శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వారి కరకమల సంజాతులు,దత్తపీఠ ఉత్తరాధికారి పరమహంస పరివ్రాజకాచార్య వర్య శ్రీ దత్తవిజయానంద తీర్థ స్వామీజీవారి 22వ చాతుర్మాస్య వ్రత దీక్షా మహోత్సవములు 10-07-2025 నుండి 07-09-2025 వరకు శ్రీపాద వల్లభ అనఘా దత్తక్షేత్రంలో నిర్వహించబడును అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వంశీకృష్ణ ఘనపాఠీ మైసూరు సంచాలకులు పర్యవేక్షణలో ఈ పూజ కార్యక్రమాల మొత్తం వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ దత్తవిజయానంద తీర్థ స్వామీజీవారు మాట్లాడుతూ ఒక్కరోజు ఒక్కొక్క పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నాము అని ఈ రోజు నారాయణుడి నారాయణీయం గురువార్ప పారాయణం వందలాదిమంది భక్తులు ప్రజలు పాల్గొని విజయవంతం పారాయణం చేశారు అని అన్నారు. అలాగే శ్రీ గణపతి సచ్చిదానంద ప్రశాస్తి,నవకోటి దత్తయాగ మహాసంకల్పంలో భాగంగా అష్టమకోటి దత్తయాగ ప్రారంభము,జైమిని భారతము, చాతుర్మాస్య ప్రవచనము ప్రారంభము,యజుర్వేద ఘనపారాయణము,నగరసంకీర్తన, శ్రీఅనఘాదత్తస్వామికి తైలాభిషేకము,కుంకుమార్చన,నరహరితీర ఆరాధన,అర్చక సభ,సంపూర్ణ కృష్ణయజుర్వేదీయ మూలపారాయణము,వరలక్ష్మి వ్రతం రాఖీ పౌర్ణమి, శ్రీనివాస్ కళ్యాణము,స్వాతంత్ర దినోత్సవ ము,అనగాష్టమి వ్రతము, శ్రీ కృష్ణాష్టమి,క్రియాయోగ తరగతులు,ప్రాజాపత్యేష్టి, సారస్వతేష్టి యాగము,శ్రీఅనఘాలక్ష్మీ సమేత శ్రీదత్త సత్యనారాయణ స్వామివారి దివ్య కళ్యాణము,వినాయకచవితి,శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీవారి ఆగమనము,చాతుర్మాస్య వ్రతపరిసమాప్తి వీటిని నిర్వహిస్తామని తెలిపారు.

# కౌవులు రైతుకు న్యాయం చేయండి

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం రూరల్ మల్లం గ్రామానికి చెందిన కొండూరి రామనరసింహా నాగేశ్వరరావుకి చెందిన 177/178 106/123 సర్వేనెంబర్లో ఎనిమిది ఎకరాలభూమి నీ కౌలు రైతు అయినా సభ్యుడిప్రజ్ఞాన కుమార్ కి రెండు సంవత్సరాల క్రితం ఇవ్వగా ప్రజ్ఞాన్ కుమార్ కౌలు రైతు పాసుబుక్ పొంది ఉండి, తగుభూమిని కౌలుకి చేస్తూ ఉండగా గత సంవత్సరం అదే గ్రామానికి చెందిన కుంపట్ల చెల్లారావు కుంపట్ల వెంకటరాజా అసాములు ఈ భూమిపై మాకు హక్కు ఉందంటూ దౌర్జన్యం చేయడంతో ఇది కాస్త డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి చేరడం జరిగింది. దీనిపై పవన్ స్పందించి కలెక్టర్ షాన్ మోహన్ కి అప్పగించగా ఈ భూమిని గత యజమాని కుంపట్ల మునిరత్నంనికి అప్పుజెప్పగా ఆమె అమ్మిన యజమానికి కోడూరి నరసింహ నాగేశ్వరరావుకి భూమిని స్వాధీనం చేయడం జరిగింది. అప్పటినుండి కౌలు రైతు అయినా సభ్యుడి ప్రజ్ఞాన కుమారు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎనిమిది ఎకరాల భూమిని కవులు సాగు కొనసాగించాడు. మరల కుంపట్ల చెల్లారావు కుంపట్ల వెంకటరాజ అను వ్యక్తులు మరల పదిమంది రప్పించి తన ట్రాక్టర్తో దమ్ము చేసి ఉన్న నా పొలంలో అక్రమంగా ప్రవేశించి వరి విత్తనాలు జల్లి నన్ను మానసికంగా షాకు గురి చేస్తున్నారని ప్రజ్ఞాన్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజుల క్రితం గత భూమి యజమానిరాలు కుంపట్ల మునిరత్నం కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ కు నాకు చెందిన పై సర్వే నెంబర్లలో గల భూమిని నేను గతంలోనే వేరే వాళ్ళకి అమ్ముకున్నానని ఆ యొక్క భూమితో మా మరదలైన కుంపట్ల చెల్లారావు కుంపట్ల వెంకటరాజాకి ఎలాంటి సంబంధం లేదని కుంపట్ల మునిరత్నం ఫిర్యాదు చేయగా తక్షణమే ఆయన స్పందించి పిఠాపురం సిఐ శ్రీనివాస్ కి తెలియపరిచి గత భూమి యజమాని అయిన కొండూరి రామనరసింహా నాగేశ్వరరావుకి వెంటనే తన భూమిని స్వాధీనపరచమని తెలియజేయడం జరిగిందని,అయినా సరే కుంపట్ల చెల్లారావు కుంపట్ల వెంకటరాజా తమ దౌర్జన్యం ఏమాత్రం ఆపడం లేదని ప్రజ్ఞాన్ కుమార్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకమీదటైనా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించి నా యొక్క కవులు భూమి లోకి ప్రవేశించి నాపై దౌర్జన్యం చేసి నన్ను కులంతో దూషిస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుని నన్ను వీరు నుండి కోరుచున్నానని ప్రజ్ఞాన్ కుమార్ కోరాడు.

# పవన్ కళ్యాణ్ స్ఫూర్తి తో డొక్కా సీతమ్మ క్యాంటీన్ లో అన్నదానం

## తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యం లో ప్రతీ మంగళవారం నిర్వహణ

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట పట్టణం స్థానిక పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో జగ్గంపేట జనసేన ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తున్నారు. ఈ రోజు అన్నదానం కార్యక్రమం ని జగ్గంపేట నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ క్యాంటీన్ ని ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతు గత ఎన్నికల అన్నంతరం ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ప్రారంభించి ప్రతి మంగళవారం నిర్విరామం గా కొనసాగిస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమం లో , మాధపు వీరబాబు,కురుమల్ల నాగేశ్వరావు,మరిసే రామకృష్ణ,పొట్టంశెట్టి రమేష్,గంధం శ్రీను,కనకరాజు,అరినే రాజేష్,పాలెం బాబీ,చల్లా రాజ్యలక్ష్మి,గండికోట శ్రీను,శ్రీమన్నారాయణ,కాయల మణికంఠ,ముత్యాల వెంకట రాజు,డ్రిల్ల్ మాస్టారు, ఇతరులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సచివాలయం నుండి బదిలీపై వెళ్లిన అధికారులను సన్మానించిన సర్పంచ్ సూతి వీరకృష్ణ ప్రసాద్

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం తిరుమాలి గ్రామ సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్ సేనాపతి అజయ్ కుమార్,ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఆత్మకూరి మణికంఠను సర్పంచ్ సూతి వీర కృష్ణప్రసాద్ మంగళవారం ఘనంగా సన్మానించారు. తిరుమాలి సచివాలయంలో విధులు నిర్వర్తిస్తూ బదిలీపై రామవరం, బురుగుపూడి గ్రామాలకు వెళ్తున్న స్థానిక సర్పంచ్ సూతి వీర కృష్ణ ప్రసాద్ గ్రామ నేతల చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. స్థానిక నేతల సమక్షంలో పుష్పగుచ్చాన్ని ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సూతి ప్రసాద్ మాట్లాడుతూ తిరుమాలి గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఇప్పటివరకు చేసిన సేవలను కొనియాడారు. ఉద్యోగ బాధ్యతలో బదిలీలు సహజమని అన్నారు. బదిలీపై వెళ్లే గ్రామంలో కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిన్న ప్రసాద్ యర్రా బుల్లి వీర్రాజు,బద్ది బాబి,కానూరు దుర్గాప్రసాద్, కానూరు బ్రహ్మానందం, చవ్వాకుల నాగబాబు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ శాస్త్రవేత్తల కోసం అంతరిక్ష విద్యా శిబిరం స్పేస్ ఎడ్యుకేషనల్ క్యాంప్

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం




కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో, సమగ్ర శిక్షా మరియు ముస్కాన్ సహకారంతో నిర్వహించిన స్పేస్ ఎడ్యుకేషనల్ క్యాంప్ పిఠాపురంలో ఆర్ఆర్బీ హెచ్ ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జులై 28 2025న ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ సైన్స్ సిటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.వెంకటేశ్వర్లు సైన్స్ సిటీ స్టేట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీకాంత్ ముస్కాన్ సంస్థ చీఫ్ ఆపరేషనల్ మేనేజర్ ప్రసిద్ధి దీప్నాథ్ మరియు వారి టీం సైన్స్ సిటీ రిలేషన్ ఆఫీసర్ శివరాం కాకినాడ డివిజన్ ఉపవిద్యా శాఖ అధికారి నాయుడు వెంకటేశ్వరరావు మరియు జిల్లా సైన్స్ అధికారి ఎం. శ్రీనివాస్ వినిల్ హాజరయ్యారు. ఈ క్యాంప్లో పాఠశాల విద్యార్థులకు రాకెట్ లాంచింగ్ విధానం వివిధ రకాల రాకెట్లు మరియు వాటిలో వాడే ఇంధనాలు టెలిస్కోప్, రోబోటిక్స్, వర్చువల్ రియాలిటీ, డ్రోన్లు వంటి ఆధునిక సాంకేతిక అంశాలపై ప్రాథమిక అవగాహన కల్పించడమే కాకుండా ఈ సాంకేతికతలు ప్రస్తుత కాలంలో ఎలా ఉపయోగించబడుతున్నాయో వివరిస్తూ ప్రాక్టికల్ డెమోస్ నిర్వహించబడ్డాయి. స్పేస్ ఎడ్యుకేటర్లు విద్యార్థుల్లో విజ్ఞానపరమైన ఆసక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా, ఆసక్తిగా ఈ సాంకేతిక పరిజ్ఞానం గురించి తెలుసుకున్నారు. ఈ క్యాంప్ వారి భవిష్యత్ కెరీర్ నిర్మాణానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ స్పేస్ ఎడ్యుకేషనల్ క్యాంప్ గ్రామీణ విద్యార్థుల్లో విజ్ఞానానికి ఒక వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏఎంసి చైర్మన్ దుర్గ భవాని ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు యాహియా మరియు పాఠశాల ఉపాధ్యాయులు,ఈ అవకాశాన్ని కల్పించినందుకు సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, సమగ్ర శిక్షా మరియు ముస్కాన్ సంస్థలకు ధన్యవాదాలు తెలిపారు.

# తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో హరిహర వీరమల్లు సక్సెస్ సెలబ్రేషన్స్

## కేక్ కటింగ్, స్వీట్స్ పంపిణీ చేసిన రమేష్

ప్రజా భూమి జగ్గంపేట




ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు మరియు జనసేన పార్టీ అధినేత శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ నటించిన హిస్టారికల్ మూవీ హరిహర వీరమల్లు ఇటీవల విడుదలై భారీ విజయం సొంతం చేసుకోవడంతో ఈరోజు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో జగ్గంపేట నాగేశ్వరావు థియేటర్ లో సంబరాలు జరిగాయి. ముందుగా తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో జనసైనికులు సినిమా చూసి అనంతరం కేక్ ను కట్ చేసి, స్వీట్స్ పంచుతూ తమ నాయకుడు పవన్ కళ్యాణ్ సినిమా భారీ విజయం చేకూరడం పట్ల తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ హరిహర వీరమల్లు సినిమా ఘన విజయం సాధించడం చాలా ఆనందంగా ఉందని, చరిత్ర గురించి చెప్పడం సందేశాత్మక సినిమాలు తీయడం కేవలం మా పవన్ కళ్యాణ్ గారికి మాత్రమే సాధ్యమని, రికార్డు స్థాయిలో ఈ సినిమా కలెక్షన్ ల వర్షం కురిపిస్తుందని, వైసిపి నాయకులు దిగజారి పోయి సినిమాని డిజాస్టర్ అని అపోహలు సృష్టించినా ప్రజలు సినిమా ని ఆదరించి ఘన విజయం అందించారని ఇది వైసీపీ నాయకులకి చంపదెబ్బ లాంటిదని అన్నారు. ఇంతటి ఘన విజయం సాధించడానికి కృషి చేసిన తెలుగు రాష్ట్ర ప్రేక్షకులకు ప్రజలందరికీ కూడా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారీగా జనసైనికులు, కార్యకర్తలు, వీరామహిళలు,పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు

# సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమానికి అపూర్వ స్పందన..

## ఏడాది పాలనపై అడుగడుగునా ప్రజల ఆనందోత్సాహం.. మల్లవరంలో సుపరిపాలన తొలి అడుగు రచ్చబండ కార్యక్రమంలోఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





ప్రజా భూమి జగ్గంపేట

కూటమి ప్రభుత్వ పాలన పై ప్రజల్లో ఉన్న నమ్మకానికి నిదర్శనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సుపరపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలం మల్లవరం గ్రామంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పాల్గొన్నారు. ముందుగాగ్రామంలోని ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ చేయవలసిన కార్యక్రమాలను తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం మహా న్యూస్ వారు నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలువురు మాట్లాడుతూ మల్లవరం గ్రామానికి అన్ని రకాలుగా అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ముఖ్యమంత్రి చంద్రబాబులకు రుణపడి ఉంటామని ప్రతి ఇంట్లో కూడా వాళ్ళ ఇద్దరి ఫోటోలు పెట్టుకోవాలని అన్నారు. ముఖ్యంగా త్రాగునీరు అందించే ఏర్పాట్లు చేయాలని పశువుల ఆసుపత్రి ఈ గ్రామంలో ఏర్పాటు చేయాలి అన్నారు. విద్యుత్తు సమస్యను పరిష్కరించాలని, డ్రైనేజీ లు నిర్మించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ఎలక్ట్రికల్ ఏఈ కి విద్యుత్ సమస్య పది రోజుల్లోనే పరిష్కరించాలని ఆదేశించారు. సంవత్సర కాలంలో మంచినీటి సమస్య పూర్తిస్థాయిలో పరిష్కరిస్తానని జలజీవన్ మిషన్ ద్వారా శుద్ధి చేసిన మంచినీరు అందిస్తానని అన్నారు. ప్రతి సమస్యను అక్కడ ఉన్న అధికారులకు ఆదేశించి పరిష్కరించాలన్నారు. గ్రామంలో మూడు కోట్ల యాభై లక్షలు రూపాయలతో అభివృద్ధి చేయడమే కాకుండా 130 కోట్ల రూపాయలతో మల్లవరం ఎత్తిపోతల పథకాన్ని తీసుకొచ్చి 17% పనులు పూర్తి చేయడం జరిగిందని తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వం ఆ ప్రాజెక్టు నిర్వీర్యం చేసిందని భూపతిపాలెం గురుకుల పాఠశాల ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ గా తయారు చేస్తానని తను నాలుగుసార్లు ఎమ్మెల్యేగా నాలుగు ఇరిగేషన్ ప్రాజెక్టులు తీసుకొచ్చి మెట్ట ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, అడపా భరత్ బాబు, ఉంగరాల రాము, కన్నబాబు, పోతుల మోహనరావు, మారిశెట్టి భద్రం, సర్పంచ్ విడుదల లక్ష్మి అర్జున్ రావు, ఎంపీటీసీ మరిసే అరుణ అప్పారావు, సత్యం రాజా, గొర్రెపల్లి శ్రీను, జీవి నాయుడు, పంచాయతీ పాలకవర్గం టిడిపి కార్యకర్తలు, మల్లవరం గ్రామ మహిళలు ప్రజలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాగంపేట లో సీలింగ్ భూములను పేదలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించాలి

## ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు డిమాండ్

ప్రజాభూమి,గండేపల్లి



గండేపల్లి మండలం జడ్. రాగంపేట గ్రామంలో సర్వే నెంబర్ 204 లో ఉన్న ఎనిమిది ఎకరాలు సీలింగ్ భూమిని జడ్ .రాగంపేట, నీలాద్రి పేట కు చెందిన దళిత, ఇతర పేదలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించాలని, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నీలాద్రి పేట లో ఇళ్ల స్థలాల సమస్య పై ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇళ్ళులేని నిరుపేదలు పెద్ద ఎత్తున సమావేశమయ్యారు. అనంతరం ధర్నా నిర్వహించారు. ఈ సమావేశానికి పిడిఎస్యు (వి) రాష్ట్ర కార్యదర్శి కే సతీష్ అధ్యక్షత వహించగా ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు , జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, ఏఐఎఫ్ టు యు ప్రధాన కార్యదర్శి కుంచె అంజిబాబు, అధ్యక్షులు మడికి సత్యం, ప్రగతిశీల మహిళా సంఘం ( స్త్రీ విముక్తి) నాయకులు రెడ్డి దుర్గాదేవి, ఏపీ ఆర్ సి ఎస్ నాయకులు కర్నాకుల రామలింగేశ్వరరావు, ఎల్లే సత్తిబాబు తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ 78 ఏళ్ళ స్వతంత్ర భారతంలో నేటికీ ఉండడానికి ఇల్లు లేక అనేకమంది ఇబ్బంది పడుతున్నారని, ఇళ్ల స్థలాలు పంపిణీ చేశామని గొప్పలు చెప్పుకుంటున్న పాలకవర్గ పార్టీలు ప్రజల ఇళ్ల స్థలాల సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించలేదని విమర్శించారు. గండేపల్లి, జగ్గంపేట మండలాల్లో నేటికీ అనేకమంది ఇళ్ల స్థలాలు లేక అద్దె ఇళ్లలోనూ, చెరువు గట్ల మీద, రోడ్డు వారన గుడిసెలలో దుర్భర జీవితాన్ని గడుపుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన విధంగా గండేపల్లి మండలం జడ్. రాగంపేట గ్రామంలో 204 సర్వే నెంబర్ లో సుమారు 8 ఎకరాల సీలింగ్ భూమి నిరుపయోగంగా ఉందని, ఆ భూమిని జడ్. రాగంపేట, నీలాద్రి పేట గ్రామాలకి చెందిన దళిత, ఇతర పేదలకు మూడేసి సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలుగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ నాయకులు జాను, శభాష్టియన్, నాగమణి ,ఇళ్ల స్థలాలు పోరాట కమిటీ నాయకులు దూళ్ళ ఆశీర్వాదం , నందా లక్ష్మి, ఏ .వీరగనిక, రమణ తదితరులు పాల్గొన్నారు. ల

# మైనర్ బాలికపై ఉపాధ్యాయుడు దుష్ప్రర్తన హేయ మైన చర్య

## రాష్ట్ర కాంగ్రెస్ లిబరేషన్ పార్టీ మహిళా కన్వీనర్



ప్రజాభూమి అమలాపురం

రాయవరం గ్రామంలో 9వ తరగతి చదువుతున్న మైనర్ బాలికపై ఉపాధ్యాయుడు చేపట్టిన దుష్ప్రవర్తన హేయ మైన చర్య అని రాష్ట్ర లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ మహిళాకన్వీనర్ బొజ్జాఐశ్వర్య అన్నారు. ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్టు ఆమే పేర్కొన్నారు. ఈ మేరకుబాధ్యతాయుతమైన వ్యక్తి గా రాయవరం పోలీస్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వారికి లేఖ వ్రాసి నట్టు ఆమే తెలిపారు. ఒక ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్ షాజీ జయరాజ్ ఆ బాలికపై తీవ్రమైన మరియు కలతపెట్టే నేరానికి పాల్పడ్డారని, ఇది ఆమె శారీరక మరియు మానసిక శ్రేయస్సును తీవ్రంగా ప్రభావితం చేసిందనిఇటువంటి చర్యలు నైతికంగా తప్పు మాత్రమే కాదు లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ పోక్సో చట్టం, 2012 ప్రకారం తీవ్రమైన నేరం గా పరిష్కరించాలని చట్ట ప్రకారం కఠినంగా వ్యవహరించాలని ఆమే పేర్కొన్నారు. ఒక విద్యా సంస్థలో అధికార స్థానంలో ఉన్న వ్యక్తి ఒక బాలికను ఈ విధంగా దోపిడీ చేయడం దిగ్భ్రాంతికరం మరియు సిగ్గుచేటని ఆమే అన్నారు.పోక్సో చట్టం మరియు ఐ పి సి లోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలని, నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలని మరియు బాధితురాలికి వైద్య, చట్టపరమైన మరియు మానసికంగా పూర్తి మద్దతు లభించేలా చూడాలని ఆమే లేఖలో ప్రస్తావించారు.పిల్లలకు హాని కలిగించే ధైర్యం చేసే ఇతరులకు ఇది బలమైన సందేశంగా ఉపయోగపడేలా ఫోక్సో చట్టం కింద నిందితులను కఠినంగా శిక్షించాలని ఆలస్యం లేకుండా న్యాయం జరగేలా చూడాలని భివిష్యత్ లో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కనువిప్పు కలిగేలా ఉండాలని కోరారు.

# ముద్ర యోజన రుణ కల్పనతో జీవనోపాధి మెరుగు పరుచుకోవాలి.



ప్రజాభూమి,రామచంద్రాపురం.

ముద్ర యోజన రుణ కల్పన పథకం కింద చిన్న వ్యాపా రాలకు పూచికత్తులేని ఆర్థిక సహాయం పొంది జీవనోపా దులు మెరుగుపరుచుకో వాలని. రాష్ట్ర కార్మిక శాఖ మాత్యు లు వాసంశెట్టి సుభాష్ అన్నారు మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు డ్వాక్రా సంఘాల మహిళలతో సమావేశం నిర్వహించి ముద్రా రుణాలు ఉన్నతి, శ్రీనిధి కమ్యూ, నిటీ ఇన్వెస్ట్మెంట్ ఫండ్ , ప్రధానమంత్రి ఉపాధి కల్పన, ప్రధాన మంత్రి ఫార్మలైజేషన్ మైక్రో ఎంటర్ప్రైజెస్, భారతీయ రఘు పరిశ్రమల అభివృద్ధి బ్యాంకు ,మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే సూక్ష్మ పరిశ్రమల ప్రోత్సాహక కార్యక్రమం అవసరమైన శిక్షణ కౌన్సి లింగ్ అంశాలపై చర్చిం చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముద్ర యోజన పథకం కింద రూ. 20 లక్షల వరకు పూచీకత్తు లేని రుణాలను పొందే అవకాశం ప్రస్తుతం ఉందనీ. గతంలో గరిష్ట పరిమితి రూ. 10 లక్షలు మాత్రమే ఉండేదన్నారు వ్యాపారం యొక్క అవసరాలు, వృద్ధి దశ ఆధారంగా రుణాల కల్పన తొలుతగా 50,000 నుండి 5 లక్షల వరకు ప్రారంభించి నాలుగో దశలో బ్యాంకులకు తిరిగి చెల్లించే విధానంపై నమ్మకాన్ని పెంపొందించుకుంటూ తరుణ్ ప్లస్ ద్వారా 10 లక్షల నుండి 20 లక్షల వరకు పూచీ కత్తులేని రుణం పొంద వచ్చునన్నా రు.ఈ రుణాలు తయారీ రంగం,వాణిజ్యం, సేవలు వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలలో నిమగ్న మైన వ్యవసాయేతర సూక్ష్మ, చిన్న వ్యాపారాలకు అందుబాటులో ఉంటా యని, ఈ పథకం ముఖ్యం గా మహిళా పారిశ్రామిక వేత్తలను, కొత్త వ్యాపారా లను ప్రోత్సహించడానికి ఉద్దేశించబడిందన్నారు. డిఆర్డిఏ పిడి జై చంద్ర గాంధీ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ లకు ఉన్నతి పథకం ఎంతగానో జీవనోపాదుల కల్పనకై ఉపయోగపడు తుందన్నారు. స్త్రీ నిధి రుణం ద్వారా ఉపాధి అవకాశా లను 50 వేల నుండి రెండు లక్షల వరకు పొందవచ్చును అన్నారు కమ్యూనిటీ ఇన్వె స్ట్మెంట్ ద్వారా అంతర్గత రుణాలు పొందుతూ వ్యా పారాలను అభివృద్ధి చేసు కోవచ్చునన్నారు. ఎల్ డి ఎం కేశవ వర్మ ప్రసంగిస్తూ ఎం ఎస్ ఎం ఈ యూనిట్లు నెలకొల్పేందుకు రుణాలు కల్పన జరుగుతుందని, ప్రధాన మంత్రి ఉపాధి కల్పన స్కీములు ద్వారా సబ్సిడీతో కూడిన రుణా లను పొంది యూనిట్లను స్థాపించుకోవచ్చునన్నారు స్వయం సహాయక సంఘా లకు రుణాల పంపిణీ ప్రక్రియను మంత్రివర్యులు చేతుల మీదుగా నిర్వ హించారు. ఈ కార్యక్ర మంలో ఆర్డీవో దేవరకొండ అఖిల మండల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# మోడరన్ లో జాబ్ మేళాకు విశేష స్పందన



ప్రజాభూమి,రామచంద్రపురం.

రామచంద్రపురం పట్టణంలోగల మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో వికాస ఆధ్వర్యంలో జరుగుతున్న జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఈమేళాకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ విచ్చేసి మంగళవారం ప్రారంభించారు. ఈ జాబ్ మేళాకు 12 కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. 229 మంది అభ్యర్థులు హాజరవగా 92 మంది అభ్యర్థులు సెలెక్ట్ అయినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజవర్గంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కలుగజేయాలని లక్ష్యంతో ప్రతివారం క్రమం తప్పకుండా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈవారం జాబ్ మేళా నిర్వహణకు ఏర్పాట్లు చేసిన మోడరన్ అధినేత డాక్టర్ లయిన్ జి.వి.రావును మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం జి. వి. రావు మాట్లాడుతూ యువతకు ఉద్యోగ అవకాశాలు కలుగజేసేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్న మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆశయానికి అనుగుణంగా యువత నడుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, నారపరెడ్డి బలరాం, మోడరన్ ప్రిన్సిపాల్ పి వెంకటేశ్వర్లు, మోడరన్ డిగ్రీ కాలేజీ ప్లేస్ మెంట్ ఆఫీసర్ జి. మాణిక్యం, వివిధ కంపెనీల ప్రతినిధులు, నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

# హాసన్ బాధలో భారత సైన్యానికి సంఘీభావం

## సర్పంచ్ ఆధ్వర్యంలో ఆపరేషన్ మహాదేవ్ కుసెల్యూట్





ప్రజాభూమి,రామచంద్రపురం.

రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో భారత సైన్యానికి సంఘీభావంగా "ఆపరేషన్ మహాదేవ్"సెల్యూట్ చేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.పహల్గం మాస్టర్ మైండ్ ఉగ్రవాదితో పాటు మరో ఇద్దరు ఉగ్రవాదులను భారత సైన్యం అంతమొందించిన నేపద్యంలో హసన్ బాద జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల విద్యార్థులు గ్రాస్థులతో కలిసి ర్యాలీ నిర్వహించినట్లు సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు తెలియజేయజేశారు. అనంతరం గ్రామస్థులు అందరూ స్వీట్స్ పంచుకొని సంబరం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు జిల్లా ప్రజా పరిషత్ విద్యార్థులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి సహకరించి నిధులు మంజూరు చేయాలి

## బంధనపూడి సర్పంచ్ తిరుమల వేణి



ప్రజాభూమి ,కాజులూరు.

గ్రామ అభివృద్ధి పరంగా కీలకమైన వాటర్ ట్యాంక్ పనులు తోపాటు సీసీ రోడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి అభివృద్ధికి సహకరించాలని కాజులూరు మండలం బంధనపూడి గ్రామ సర్పంచ్ తిరుమలవేణి సత్యనారాయణ మంత్రి తండ్రి వాసంశెట్టి సత్యం ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరక ఈ అంశంపై మంత్రి తండ్రి సత్యం సానుకూలంగా స్పందించారని సర్పంచ్ తిరుమల వేణి పేర్కొన్నారు. ప్రజల అవసరాలు , గ్రామాల అభివృద్ధికి ఎటువంటి సహాయ సహకారాలు అవసరమైనా తీసేందుకు మేము సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ తండ్రి సత్యం హామీ ఇచ్చినట్లు ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు.అలాగే మంత్రి సుభాష్ ప్రజా సంక్షేమానికే మొదటి ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలియజేశారని కచ్చితంగా కూటమి ప్రభుత్వం బందనపూడి గ్రామ ప్రజలకు నిబద్ధతతో అండగా నిలుస్తుందని వారు స్పష్టం చేసినట్లు పేర్కొన్నారు.

# విద్యుత్ లోవోల్టేజ్ సమస్యలకు చెక్ పెట్టి నిరంతరాయంగా సరఫరా చేపట్టాలి

## కోనసీమ కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సుపరి పాలన అందించాలనే ప్రధాన అంశంగా ఉందని ఆ దిశగా విద్యుత్ సమస్యలపై ఏపీ ఈపీడీసీఎల్ ఇంజనీర్లు ప్రత్యేకదృష్టి పెట్టి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసేలా జిల్లాలో లోవోల్టేజ్ సమ స్యలకు చెక్ పెడుతూ నాణ్యమైన విద్యుత్ సరఫరాను సజావుగా చేస్తూ జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం నందు ఏపీఈపి డిసిఎల్ ఇంజనీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించి జిల్లాలో మండలాల వారిగా విద్యుత్ సరఫరాలో సమస్యలు పరి ష్కారంపై తీసుకుంటున్న చర్యలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ జిల్లావ్యాప్తంగా తీర ప్రాంతం వెంబడి లోవోల్టేజ్, పవర్ కట్, సమస్యలు పట్ల ఫిర్యాదులు వస్తున్నాయని నాణ్య మైన విద్యుత్ను నిరంతరాయంగా సరఫరా చేసేందుకై, వినియోగదారుల కొరకు ప్రత్యేక విభాగం ద్వారా విద్యుత్ సరఫరా, ఆక్వా కమర్షియల్ కు రంగాలకు ప్రత్యేక సెక్షన్లుగా విభజించు కోవాలని సూచించారు. లేనిపక్షంలో కమర్షియల్ గా ఎక్కువగా విద్యుత్ లోడ్ ఉండడం వల్ల లో వోల్టేజ్ సమస్యలు ఉత్ప న్నమై గృహ వినియోగదా రుల గృహోప కరణాలు చెడిపోయి తీవ్ర ఇబ్బం దులు ఎదురవుతాయని సూచించారు. పొడవైన విద్యుత్తు లైను కొబ్బరి తోటలు మూలంగా తర చుగా విద్యుత్తు అంతరా యాలు ఎదుర వుతాయని అలా కాకుండా ఎక్కడికక్కడ సబ్ స్టేషన్ ల వారిగా లైన్లో విభజించి సరఫరా చేయాలని సూచించారు. సీజన్ల వారీగా విద్యుత్ సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు. లోవోల్టేజ్ పవర్ కట్ సమస్యలను పరిష్కరించే దిశగా ప్రస్తుతం ఉన్న ట్రా న్స్ఫార్మర్ల కెపాసిటీ నీ పెంచాలని, అదేవిధంగా పవర్ డిస్ట్రిబ్యూషన్ విద్యుత్తు లైన్ల నవీకరించాలని ఆదేశించారు . సబ్ స్టేషన్లు వారిగా విద్యుత్ సమస్యలకు చెక్ పెట్టాలని సూచించారు. ఆగస్టు నెలాఖరు నాటికి విద్యుత్ సమస్యలను పూర్తిస్థాయి లో పరిష్కరించి నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయాలని ఆదేశిం చారు. విద్యుత్ ఉప కేంద్రాలు పెంచడానికి చర్యలు తీసు కోవాలన్నారు పీఎం సూర్యఘర్ పథకంపై సమీక్షిస్తూ ఎస్సీ ఎస్టీలకు యూనిట్ల ఏర్పాట్లు ప్రత్యేక చొరవ తీసుకుని యూనిట్ల ఏర్పాటుకు ఏజె న్సీలను నియమించాలని ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో ఏపీఈపీడీసీఎల్ ఎస్ ఇ బి రాజేశ్వరి, డివిజన్ మండల వారి ఇంజనీర్లు పాల్గొన్నారు

# అంతరిక్ష విజ్ఞానం పట్ల అవగాహనే 'స్పేస్ స్కిల్' లక్ష్యం: ఎమ్మెల్యే ఆనందరావు

ప్రజాభూమి, అమలాపురం



అంతరిక్ష విజ్ఞానం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా సైన్స్ సిటీ ఆధ్వర్యంలో 'స్పేస్ స్కిల్' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లుఅమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అనచనారు. సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం నాడు "స్పేస్ స్కిల్" కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు అంతరిక్ష పరిశోధనల పట్ల అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆనందరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చదువు అంటే సాఫ్ట్ వేర్ ఉద్యోగం ఒకటే కాదని సాంకేతిక విజ్ఞానం ద్వారా అనేక అవకాశాలు ఉన్నాయని తెలిపారు. డ్రోన్ టెక్నాలజీకి పెరుగుతున్న ప్రాధాన్యతను ఆయన వివరించారు. సైన్స్ విజ్ఞానాన్ని విద్యార్థులకు చేరువ చేసేందుకు సైన్స్ సిటీ సీఈఓ వెంకటేశ్వర్లు చేస్తున్న కృషిని అభినందించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురంలో సైన్స్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ప్రకటించారు. ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు మాట్లాడుతూ. అంతరిక్ష విజ్ఞానానికి ప్రస్తుతం పెరిగిన ప్రాధాన్యతను వివరించారు. రాజకీయాలకు అతీతంగా అమలాపురం అభివృద్ధికి ఎమ్మెల్యే ఆనందరావు చేస్తున్న కృషిని అభినందించారు. అమలాపురం హైస్కూల్ 300 సంవత్సరాల చరిత్ర ఉందని, ఈ పాఠశాల అభివృద్ధికి తగిన నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేను కోరారు. సైన్స్ సిటీ సీఈఓ ఎస్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంతరిక్ష ప్రయోగాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు సర్వశిక్షాభియాన్ ముస్కాన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. సైన్స్ సిటీ స్టేట్ కోఆర్డినేటర్ శ్రీకాంత్, సర్వ శిక్షాభియాన్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ మమ్మీ, ముస్కాన్ సిఓఓ ప్రణేష్ దేబ్ నాథ్, జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భమిడిపాటి రామకృష్ణ, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పెచ్చెట్టి విజయలక్ష్మి, మున్సిపల్ కౌన్సిలర్ సంసాని బుల్లి నాని,పిఏసిఎస్ అధ్యక్షులు మట్టా మహాలక్ష్మి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్వేదిశ్రీ లక్ష్మి నరసింహా స్వామి దేవస్థాన భూముల రీ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి

## - జెసి టి నిశాంతి

ప్రజాభూమి అమలాపురం



అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం అంతర్వేది గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన భూముల రీ-సర్వే ప్రక్రియను వేగవంతం చే యాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ. నిషాంతి సంబం ధిత అధికారులను ఆదేశించింది. మంగళ వారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జిల్లా రెవెన్యూ అధికారి, దేవాదాయ శాఖ అధికారు లు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాల కులతో కలిసి రీ-సర్వే పురోగతిపై సమీక్ష నిర్వ హించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దేవస్థాన భూముల రీ-సర్వే ఆలస్యం కావడంపై భక్తుల నుండి ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. కేశవదాసు పాలెం, అంతర్వేది, శృంగ వరపాడు గొంది గ్రామాలలో మొత్తం 895 ఎకరాల భూమి దేవస్థానా నికి చెందినదని చెప్పారు. ఇందులో 726 ఎకరాలు కొబ్బరి తోటలు, ఆక్వా చెరువులు, వ్యవసా య భూములుగా ఉండి వివిధ రకాల అద్దెలు మరియు లీజుల ద్వారా ఆదాయం లభిస్తోందని దేవస్థానం ఈవో వెల్లడించినట్లు ఆమె పేర్కొన్నారు. మిగిలిన 139 ఎకరాలు దేవస్థానం ప్రత్యక్ష ఆధీనంలో ఉన్నాయని తెలిపారు.ఈ భూముల్లో 500 ఎకరాల రీ-సర్వే ఇంకా పెండింగ్‌లో ఉందని చెప్పారు. దేవస్థాన అధి కారులతో కలిసి అద్దెలు, లీజుల చెల్లింపుల అంశా లపై కూడా సమీక్షించారు. గతంలో భూములపై వివిధ శాఖలతో నిర్వహించిన సమావేశాలు, తీసుకున్న నిర్ణయాలు, వాటి అమలు స్థితి తదితరాలను కూడా ఆమె ఆరా తీశారు.ఈ నేపథ్యంలో, రాబోయే ఆగస్టు 5న నిర్వహించను న్న రెండో సమీక్ష సమావేశా నికి, భూముల మొత్తం వివరాలు, లీజు డాక్యు మెంట్లు, ఖాళీ భూముల విస్తీర్ణం, ఆక్రమణలు, గత నిర్ణయాల అమలు పరిస్థి తులపై సమగ్ర నివేదికలతో హాజరు కావాలని ఆమె అధికారు లను ఆదేశించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ రాజకుమారి, ఆర్డీవో కె. మాధవి, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ వి. సత్యనారాయణ, సర్వే ఎ.డి. కె. ప్రభాకర్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏడాదిలోనే రెట్టింపు స్థాయిలో సంక్షేమ పాలన.

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి సుభాష్

ప్రజాభూమి,కాజులూరు.





ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెట్టింపు స్థాయిలో సంక్షేమ పాలన అందించారని, ఇక మీదట కూడా మరింత రెట్టింపుగా సంక్షేమ పాలన కొనసాగుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. మంగళవారం కాజులూరు మండలం తిప్పరాజుపాలెం, అయితపూడి గ్రామాల్లో సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో మంత్రి సుభాష్ కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకుంటూ, ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఆయా గ్రామాల్లో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లా డుతూ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగు తుందని తెలిపారు. ప్రజల ఆలోచనలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందన్నారు. జగన్ రెడ్డి ఎన్నికల్లో ఓడిపోయినా కూడా రీకాల్ చంద్రబాబు కార్యక్రమం చేపట్టడం సిగ్గుచేటన్నారు. వైకాపా ఇప్పటికే కాలగర్భంలో కలిసిపోయిందని ఎద్దేవా చేశారు. ఐదేళ్లు దందాలు, అరాచకాలు, మోసాలు, ఆక్రమణలతో ప్రభుత్వ సమయాన్ని వృథా చేసింది చాలక, కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని, సంక్షేమాన్ని చూసి ఓర్వలేక ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. జగన్ ఎన్ని రకాలుగా ప్రయత్నాలు చేసినా వారి ప్రయత్నాలు పలించవన్నారు. కూటమిని ఆదరించినందుకు ఏడాది పాలనలోనే ప్రజలకు మంచి చేశామన్నారు. రాష్ట్రంలో కూటమి పాలనలో, చంద్రబాబు నాయకత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీ నాయకులు, ఆయా గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు, బూత్, క్లస్టర్ ఇంచార్జిలు, డీసీలు, అనుబంధ సంస్థల నాయకులు పాల్గొన్నారు.

# బిజేపిలో కాజులూరుకు సముచిస్థానంపై హర్షం.

## కార్యవర్గంలో పదవులు పొందిన వారికి ఘన సత్కారం.

## మండల బిజేపి అధ్యక్షులు శివాజీ .





ప్రజభూమి, కాజులూరు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఇటీవల ప్రకటించిన జిల్లా కార్యవర్గంలో కాజులూరు మండలాని ముగ్గురికి బిజెపిలో సముచిత స్థానం కల్పించి గుర్తించినందుకు కాజులూరు మండల బిజెపి అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ హర్షం వ్యక్తం చేశారు. దీంతో శివాజీ ఆధ్వర్యంలో కాజులూరు బిజెపి శ్రేణులతో కలిసి మంగళవారం జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు జిల్లా ఉపాధ్యక్షురాలుగా కొప్పన లక్ష్మి జిల్లా కార్యవ్గ సభ్యులుగా పైడికొండల రామకృష్ణ లను నియమించడం పట్ల వీరికి మండల బిజేపి శ్రేణులు కార్యకర్తలతో కలిసి వెళ్లి అభినందించారు.అనంతరం ఆయా చోట్ల పదవులు పొందిన వీరిని ఘనంగా సత్కరించారు.ఈసందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కాజులూరు మండలంలో అతిశక్తివంతమైన పార్టీగా ఎదగడం, పార్టీ కార్యకర్తలంతా ఐకమత్యంగా పనిచేయడం, సేవా సమర్పణ భావముతో ప్రతి పోలింగ్ బూత్లోను కార్యక్రమాలు చేయడాన్ని పార్టీ గుర్తించడం మరింత ఇకమీదట మరింత బాధ్యత మాపై ఉందని, ఇకపై రెట్టింపు ఉత్సాహంతో మండల బిజెపి శ్రేణులంతా ఇదే స్ఫూర్తితో పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లి మరింత బలోపేతంగా తీర్చిదిద్ది రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు బిజెపి గెలుచుకునేలాగా సంఘటితంగా పనిచేస్తామని శివాజీ పేర్కొన్నారు , ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శిలు నిమ్మన రాజేష్, వాసంశెట్టి రామకృష్ణ మండల కార్యదర్శి బండారు సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు జిల్లా నాయకురాలు తలాటం అమ్మాజీ పోలిశెట్టి శ్రీనివాస్, జిల్లా నాయకులు ఎస్ వి కృష్ణమాచార్యులు, మహిళలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కిక్ బాక్సింగ్ లో సరిలేరు సగిలేరు విద్యార్థులకు

ప్రజాభూమి పోరుమామిళ్ల :



కిక్ బాక్సింగ్ లో అసోసియేషన్ ఆధ్వర్యంలో మూడవ ఇంటర్ జిల్లా కిక్ బాక్సింగ్ ఛాంపియన్ సిప్ నేషనల్ సెలక్షన్ జేవీఎస్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో బద్వేల్ లోని సరస్వతి ఇంగ్లీష్ మీడియం స్కూలులో సగిలేరు గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించారని ప్రిన్సిపాల్ నిరంజన్ వరప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ చెన్నయ్య, శ్రీకాంత్ రెడ్డి, సుమన్ విద్యార్థులను అభినందించి మరెన్నో పథకాలు సాధించాలని కోరారు, గోల్డ్ మెడల్ కుమార్, రామకృష్ణ, మహేష్ బాబు .పెద్ద ఓబయ్య, చరణ్, ప్రేమ్ సందీప్,.చరణ్ లు సాధించారు. **సిల్వర్ మెడల్స్:** అరుణ్ కుమార్, బెనహర్, దినేష్, హర్షవర్ధన్ రెడ్డి, సుదర్శన్, **బ్రాంజ్ మెడల్** జే గురు తేజేశ్వర్,అఖిల్ విజయ్ రాకేష్, లను పాఠశాల ఉపాధ్యాయులు సుబ్బయ్య, చిన్నయ్య, చిన్నయ్య, సుబ్బారెడ్డి, నాగరాజు, సుంకన్న , సుభాష్, శివ నారాయణ, నరేంద్ర, నాగేశ్వరరావు, హుస్సేన్, ఆదినారాయణ రెడ్డి, విజయ్, రచయిత బోల్లు రామ మోహన్, తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికల పోరులో నూతన హంగులు

### సీనియర్ జర్నలిస్టు మధుస్వామి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో

ప్రజాభూమి ఒంటిమిట్ట:



జర్నలిస్టుగా రెండు దశాబ్దాల అనుభవంతో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యమని స్పష్టం ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల్లో మరో ఆసక్తికర మలుపు తిరిగింది. ఈ స్థానం కోసం సీనియర్ జర్నలిస్టు, మండల ప్రజలలో మంచి గుర్తింపు ఉన్న మధుస్వామి స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. మంగళవారం విలేకరులతో మాట్లాడిన ఆయన, “ఒంటిమిట్ట మండలంలో నేను గత 20 సంవత్సరాలుగా జర్నలిస్టుగా పని చేశాను. ఈ ప్రాంత ప్రజల బాధలు, మండల సమస్యలు నా కళ్లెదుటే చూశాను. వాటిని పరిష్కరించాలన్న లక్ష్యంతోనే రాజకీయ రంగ ప్రవేశం చేస్తున్నాను,” అని వివరించారు.ఇప్పటి వరకూ పక్షపాతంలేని పాత్రికేయుడిగా ప్రజలకు దగ్గరగా ఉన్న మధుస్వామి, ప్రజల గుండెల్లో నిలిచిన జర్నలిస్టుగా మాత్రమే కాక, సమస్యల పరిష్కారానికి మార్గదర్శిగా పని చేయాలనే సంకల్పంతో రాజకీయ రంగంలోకి అడుగుపెట్టినట్లు చెప్పారు. ఆయన పేర్కొన్న విషయాల ప్రకారం, బుధవారం ఉదయం కడపలోని జడ్పీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేయనున్నారు.అదే సమయంలో, “ఒంటిమిట్ట కోదండరాముని ఆశీస్సులతో, ప్రజల ఆశీర్వాదంతో నన్ను గెలిపిస్తే... మండల అభివృద్ధి కోసం నా శక్తిమేరకు కృషి చేస్తాను” అని మధుస్వామి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రజా సమస్యల పట్ల తనకున్న అవగాహన, అనుభవం, సామాజిక బాధ్యత పట్ల నిబద్ధతను నమ్మి ప్రజలు మధుస్వామిని గెలిపిస్తారో లేదో అనే ఆసక్తికర చర్చ ప్రజల్లో మొదలైంది. మధుస్వామి స్వతంత్రంగా పోటీ చేయడం ఎన్నికలను మరింత హోరాహోరీగా మార్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## గండి క్షేత్రం శ్రావణమాస ఉత్సవాలకు వైయస్ జగన్ కు ఆహ్వానం

### - గండి దేవస్థాన ఆలయ పాలక మండలి చైర్మన్ కావలి కృష్ణతేజ

ప్రజాభూమి, చక్రాయపేట



రాయలసీమ జిల్లాలలోనే ప్రసిద్ధి చెందిన గండిక్షేత్రంలోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం నందు శ్రావణమాస మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో గండి క్షేత్రంలో జరుగు శ్రావణమాస ఉత్సవాలకు మంగళవారం తాడేపల్లిగూడెం లోని క్యాంప్ ఆఫీస్ లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని కలిసి శ్రావణ మాస ఉత్సవాలకు గండిక్షేత్రంకు రావలసినదిగా ఆహ్వానించినట్లు గండి దేవస్థాన ఆలయ పాలకమండలి చైర్మన్ కావలి కృష్ణతేజ, ఆలయ ఉప ప్రధాన అర్చకులు రాజా స్వామి లు తెలిపారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు చైర్మన్ కావలి కృష్ణతేజ తెలిపారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని ఆహ్వానించిన వారిలో పాలకమండలి సభ్యులు బిందుసాగర్, మధు, బ్రహ్మానంద రెడ్డి, కొండారెడ్డి, శ్రీనివాసుల రెడ్డి తదితరులు ఉన్నారు.

## త్వరలో అందుబాటులోకి టీటీడీ కల్యాణమండపం

### - బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్

ప్రజాభూమి, వేంపల్లె



గత ప్రభుత్వం వైఫల్యం కారణంగా వేంపల్లి లో 6 సంవత్సరాలుగా మూతపడ్డ టీటీడీ కల్యాణమండపం త్వరలో అందుబాటులో కి వస్తుందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ తెలిపారు. ఈ మేరకు స్థానిక బీజేపీ నాయకులతో కలసి కల్యాణమండపం లో జరుగుతున్న పనులను పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 20 తారీకున టీటీడీ పాలక మండలి సభ్యులు భానుప్రకాష్ రెడ్డి ని కలసి అసంపూర్తిగా నిలిచిపోయిన టీటీడీ కళ్యాణమండపాన్ని తెరిపించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. అందుకు స్పందించిన టీటీడీ అధికారులు కల్యాణమండపం లో పనులు ప్రారంభించడం శుభపరిణామమని చెప్పారు. కూటమి ప్రభుత్వం చొరవ వల్లే ఇది సాధ్యమౌతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేపీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సునీల్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబోయిన రవి యాదవ్, ప్రసాద్, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జన విజ్ఞాన వేదిక నూతన కమిటీ ఎన్నిక

### జె వి వి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా తిరుపాల్, సుబ్బారావు ఎన్నిక

ప్రజాభూమి ఒంటిమిట్ట:



జిల్లా జన విజ్ఞాన వేదిక మాజీ అధ్యక్షులు రౌఫ్ బాష అధ్యక్షతన ఒంటిమిట్ట మండలంలో మంగళవారం నాడు జన విజ్ఞాన వేదిక నూతన కమిటీని ఎన్నిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్నీ పర్యవేక్షించడానికి వచ్చిన జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు సమీర్ బాష మాట్లాడుతూ సమాజంలో పేరుకుపోయిన మూఢనమ్మకాలను పాలద్రోలి ప్రజలను, విద్యార్థులను విద్యావంతులను, శాస్త్రీయ దృక్పథం వైపు తీసుకుని రావడమే జన విజ్ఞాన వేదిక ముఖ్య లక్ష్యం అని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ జన విజ్ఞాన వేదికలో సభ్యులుగా చేరి నవ సమాజ, శాస్త్ర సాంకేతిక సమాజ నిర్మాణం కొరకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఒంటిమిట్ట మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.గౌరవాధ్యక్షులుగా ఎం.ఎల్ వెంకటసుబ్బయ్య, అధ్యక్షులుగా కే. తిరుపాల్, ప్రధాన కార్యదర్శిగా కే.ఎం. సుబ్బారావు, సమతా కన్వీనర్ గా సి.డి.పి. ప్రత్యూష, చెకుముకి కన్వీనర్ గా వై. మస్తానయ్య, కార్యదర్శులుగా రౌఫ్ బాష ,సూర్యప్రకాష్, రమణ, కృష్ణారెడ్డి ,ఖాజా మొహిద్దిన్ ఉపాధ్యక్షులుగా ఐజయ్య రాజారెడ్డి, రెడ్డయ్య తదితరులను ఎన్నుకున్నారు

## పోరుమామిళ్ల పట్టణంలో ఆర్ఎంపీ డాక్టర్ల నూతన కమిటీ ఎన్నిక

### సుబ్బరాయుడు మృతికి ఆర్ఎంపి డాక్టర్ల బృందం ఘన నివాళి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



పోరుమామిళ్ల పట్టణంలో ఆర్ఎంపీ డాక్టర్ల సమావేశం కాసుల గురు ప్రసాద్ హాస్పిటల్ లో బాలయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఆర్ఎంపీ డాక్టర్ల జిల్లా అధ్యక్షులు పాపన్న రాయల్, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ నారాయణ పొద్దుటూరు అధ్యక్షులు బాలాజీలు, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఆర్ఎంపీ డాక్టర్ ల పైన రకరకాల కారణాలతో ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు అలాగే ప్రతి హాస్పటల్ లో ఆర్ఎంపీ డాక్టర్లు సర్టిఫికెట్లు రెన్యువల్ చేసుకోవడం జరిగినది మరికొన్ని హాస్పిటల్లో జరగక చిన్నపాటి రక్త పరీక్ష పరికరాలు పెట్టుకుంటే వాటిపైన మరో రకంగా సమస్యలు సృష్టించడం. ఈ విధంగా ఆర్ఎంపీ డాక్టర్లు చాలా ఇబ్బందులు ఎదురవుతాయి కనుక ఆర్ఎంపీ డాక్టర్ల వద్దకు నిరుపేద కుటుంబాలకు చెందిన వారు ఎక్కువగా రావడం అరా కొర్ర డబ్బులు ఇవ్వడం ఇలాంటి సమస్యలతో కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా ఉన్నదని, ఇంటి అద్దెలో కరెంటు బిల్లులు, పిల్లల చదువులకు చదివించుకోలేక ఉట్టికి స్వర్గానికి లేని విధంగా ఆరోగ్య వైద్యులు ఉన్నారని వారన్నారు. ఒక వారం వ్యవధిలో పోరుమామిళ్ల పట్టణానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ శెట్టెం సుబ్బరాయుడు కుటుంబ సమస్యలు అధికమై హార్ట్ ఎటాక్ తో చనిపోవడం జరిగింది ఈ విధంగా జిల్లా కూడా అనేక ప్రాంతాలలో ఈ విధంగా జరుగుతున్నప్పటికీ ప్రభుత్వము నుండి ఎలాంటి ఆర్థిక సహాయం అందడం లేదు, ఆయా ప్రాంతాల్లోని కొంతమంది వ్యక్తులు కక్షపూరిత మైన ధోరణితో ఆర్ఎంపీ డాక్టర్లను వేధించవద్దని జిల్లా ప్రజానీకానికి వైద్యం తెలియజేయడం జరిగింది. ఆర్ఎంపి వైద్యుడు ఒక ప్రాంతంలో ఉంటే ఆ ప్రాంతంలో ఉన్న జలుబు దగ్గు, జ్వరము ఒళ్ళు నొప్పులు లాంటి సమస్యల కోసం ప్రజలు ఏ సమయంలో పిలిచిన వచ్చి వారి సమస్యలను పరిష్కారం చేయడంలో జిల్లాలో ముందు వరుసలో ఉన్నారని ఆర్ఎంపీ వైద్యులే వారన్నారు అనంతరం మండల నూతన అధ్యక్షులుగా చెన్నకేశవులు, ఉపాధ్యక్షులుగా బాలయ్యను, కోశాధికారి గురు ప్రసాద్, తో పాటు 14 మందితో కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది . కంబయ్య, శివారెడ్డి, సుధాకర్, దుర్గ భవాని, రమేష్, షేక్ నజీర్ భాష, నాయబ్, చెన్నయ్య, సోనీ, హుస్సేన్ బేగ్, గురు ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు - ఒంటిమిట్ట సిఐ బాబు

### 30 పోలింగ్ కేంద్రాల్లో భద్రతా జాగ్రత్తలు ఐదు రూట్లలో మొబైల్ పార్టీలు భాకరాపేట, మంటపంపల్లె వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు.

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు ఒంటిమిట్ట సీఐ బాబు మంగళవారం మాట్లాడుతూ.. “ఎన్నికల సమయంలో శాంతి భద్రతల పరిరక్షణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. మొత్తం 30 పోలింగ్ స్టేషన్లను 17 ప్రధాన లోకేషన్లలో ఏర్పాటు చేశాం. ఓటర్ల రద్దీ, భద్రతా అంశాల దృష్ట్యా 150 మంది పోలీసు సిబ్బందిని ఎన్నికల బందోబస్తుకు కేటాయించాం, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి కేటాయించారు” అని తెలిపారు.ఐదు రూట్లలో మొబైల్ వెహికల్స్, స్ట్రైకింగ్ ఫోర్స్ ఒంటిమిట్ట మండలాన్ని ఐదు రూట్లుగా విభజించి, మొబైల్ వెహికల్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ పరిణామాలు చోటుచేసుకున్నా వెంటనే స్పందించేందుకు ప్రత్యేక స్ట్రైకింగ్ ఫోర్స్ కూడా అందుబాటులో ఉంటుందని వివరించారు. అవాంఛనీయ కార్యకలాపాలపై నిఘా“అసాంఘిక శక్తులపై ముందుగానే ప్రత్యేక నిఘా పెట్టాం. రాత్రి వేళల్లో పెట్రోలింగ్ పెంచాం. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం,” అని సీఐ బాబు హితవు పలికారు. అదేవిధంగా, భాకరాపేట, మంటపం పల్లెవద్ద చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి, అనుమానాస్పద వాహనాల తనిఖీ చేస్తున్నామన్నారుఓటర్లకు పిలుపు ప్రజలు భయభ్రాంతులు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని, ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో జరుగుతాయన్న నమ్మకంతో ఉన్నామని తెలిపారు. గ్రామాల్లో సత్సంబంధాలు చెడిపోకుండా అన్ని వర్గాలు కలసిమెలసి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## మాటల మాయతో ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

### వైయస్సార్ సిపి జిల్లా ఉపాధ్యక్షుడుడి.వి. శశికాంత్ రెడ్డి

ప్రజా భూమి తొండూరు



మాయ మాటలతో ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని,ప్రభుత్వ పాలనలో ప్రజల శ్రేయస్సు మర్చిపోయి, మాటల మాయతో కాలయాపన చేస్తున్న ప్రభుత్వంపై వైయస్సార్ సిపి జిల్లా ఉపాధ్యక్షుడు డి.వి. శశికాంత్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని ద్రోహం చేసిందన్నారు. పథకాలను అమలు చేయక, ప్రగతికి అడ్డుపడుతోందిఅని ఆయన మండిపడ్డారు.
చిత్తశుద్ధిలేని పాలన: ప్రజలకు నేరుగా ప్రయోజనం కలిగే పథకాలపై సరైన దృష్టి లేకుండా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. అభివృద్ధి కార్యక్రమాలు కేవలం సమా వేశాల్లోనే పరిమిత మైపోయాయి అన్నారు. మాటలకే పరిమితమైన హామీలు నేడు ప్రజలకు ఆర్థికంగా, సామా జికంగా చేటు చేస్తున్నాయి అని ఆయన అన్నారు.కూటమి అనేది కేవలం అధికారం కోసమే అని,విభిన్న పార్టీల మద్దతుతో ఏర్పడిన ఈ కూటమి అధికారాన్ని దక్కించుకోవడానికే పరిమితమై, ప్రజల అవసరాలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇది దగా కోరు ప్రభుత్వం. ప్రజల సంక్షేమం అనే అంశం వారి ప్రాధాన్యతలలో లేదనే తేటతెల్లమవు తోంది,అని ఆయన పేర్కొన్నారు.పథకాలపై కాలయాపన, పింఛన్ జాబితాల నూతనీకరణ, విద్యుత్ సబ్సిడీ వంటి కీలక ప్రభుత్వ పథకాల అమలులో వాయిదాలు, అక్రమాలు వెల్లివిరుస్తున్నాయని ఆరోపిం చారు. ఇది నిర్వీర్యమైన పాలనకు నిదర్శనం అన్నారు. ప్రతి అంశంలో ప్రజల నన్నదే కాకుండా, అస్తవ్యస్తతను ఏర్పరిచే విధంగా వ్యవహరిస్తున్నారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ప్రభుత్వం మాయ మాటలతో ప్రజలను మభ్యపెడుతుందని, ప్రజలు దీన్ని గమనించి, తగిన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. అసలు కూటమి అనే భావన ప్రజల ప్రయోజనాలకోసం కాకుండా, రాజకీయ లబ్దికోసమే రూపుదిద్దుకుంది అని వ్యాఖ్యానించారు.

## ఆగస్టు 7వ తేదీన చలో విద్యుత్ సౌదా కార్యక్రమాన్ని జయ ప్రదం చేయాలి: గోడపత్రాలు విడుదల


ప్రజాభూమి, పులివెందుల



రాష్ట్రంలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులందరిని రెగ్యులర్ చేయాలనీ మంగళవారం పులివెందుల విద్యుత్ కళాక్షేత్రం నందు విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికు ల సమస్యలపైన గోడపత్రాలు, పులివెందుల డివిజన్ అధ్యక్షులు మల్లికార్జున్ రెడ్డి, కార్యదర్శి హరినాథ్ రెడ్డి, పులి వెందుల సబ్ డివిజన్ కార్యదర్శి చంద్రమౌళి, డివిజన్ కమిటీ అధ్యక్షులు సిద్ధారెడ్డి, కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు నాగభూషణం, లు విడుదల చేశారు.ఆగస్టు 7వ తేదీన చలో విద్యుత్ సౌదా కార్యక్రమాన్ని జయ ప్రధం చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియ న్ (సిఐటియు అనుబంధం) . ఈ సమావేశాన్ని ఉద్దేశించి సిఐటియు అనుబంధం జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసులు సీఐటీయూ జిల్లా నాయకులు గఫూర్ లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా కోటి రూపాయలు ఇన్సూరెన్స్ కార్మికులకు ఇవ్వాలి అని తెలిపారు.ఆగస్టు 7వ తేదీన చలో విద్యుత్ సౌదా కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు అలాగే కొత్త ఆపరేటర్లందరికి పాత ఆపరేటర్లతో సమానంగా జీతాలు ఇవ్వాలని ఫీల్డ్ అసిస్టెంట్లు అందరినీ స్కిల్ చేసి స్కిల్ వేతనం ఇవ్వాలని ప్రతి సబ్ స్టేషన్ లో నైట్ వాచ్ పెట్టాల న్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షల రూపాయలు ఇవ్వాలని అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లిన పరిష్కారం కానందున ఆగస్టు 7వ తేదీన యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్క్ సిఐటియు ఆధ్వర్యంలో చలో విద్యుత్ సౌదా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ప్రతి ఒక్క కాంట్రాక్టు కార్మికుడు ఈ ఆందోళన పోరాటంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నాము అన్నారు . వేంపల్లి సబ్ డివిజన్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది కమిటీ సబా డివిజన్ కమిటీ అధ్యక్షులుగా సి సిద్ధారెడ్డి కార్యదర్శిగా చంద్రారెడ్డి ఉపాధ్యక్షులుగా నాగభూషణం రెడ్డి, ఇసి గంగిరెడ్డి, కె. రవికుమార్ రెడ్డి, సహయ కార్యదర్శి గా సాయి రాంరెడ్డి, గంగాధర్, భాస్కర్, ట్రెజరర్ పి. భాస్కర్ బాబు , కమిటీ సభ్యులు రవి, రామచంద్రారెడ్డి, భక్తవత్సల్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, మహీర్ ఆలీ. విష్ణువర్ధన్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశం లో యునైటెడే ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియ న్ పులివెందుల డివిజన్ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి కార్యదర్శి హరినాథ్ రెడ్డి పులివెందుల సబ్ డివి జన్ కార్యదర్శి చంద్రమౌళి, వేంపల్లి సబ్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు సిద్ధారెడ్డి చంద్రారెడ్డి విద్యుత్ కార్మికులు మధుసూదన్ శేఖర్ మస్తాన్వలి గణేష్ అమర్నాథ్ రెడ్డి కుమార్ రెడ్డి బాలు మహేశ్వర్ రరెడ్డి దామోదర్ రెడ్డి రవీంద్ర అరుణ్ కుమార్ రెడ్డి గోపాల్ రెడ్డి మహీర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పులివెందుల డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గురు మోహన్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు.

## వన్ వే పెట్టడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాం తూగుట్ల మధుకు ఆటో డ్రైవర్ల వివరణ

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని పాత ఆర్టీసీ బస్టాండ్ నుంచి వెళ్లే రహదారి వన్ వే చేయడం వలన చాలా ఇబ్బందులకు గురవుతున్నామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూగుట్ల మధుసూదన్ రెడ్డి కి ఆటో డ్రైవర్లు మంగళవారం ఆయన నివాసానికి వెళ్లివారు పడుతున్న బాధలను ఆయనకు వివరించి చెప్పుకున్నారు. వారి సమస్యలను విని ఆయన తక్షణమే స్పందించినవారిని డీఎస్పీ మురళి నాయక్ దగ్గరికి తీసుకువెళ్లి ఆటో డ్రైవర్లు పడుతున్న సమస్యను ఆయనకు వివరించి వారి సమస్యను పరిష్కరింపజేయాలని డీఎస్పీ మురళి నాయక్ , ట్రాఫిక్ సిఐ హాజీవలి ని కోరారు . ఆయన చెప్పిన సమస్య మీద పోలీసు అధికారు లుసానుకూలంగా స్పందించి, ఆటోలను యధావిధి గా నడుపుకోవచ్చు అని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని తెలిపారు. నియమ నిబంధనలు పాటించని వారిపై కేసులు, జ రి మ ా న ా లు ఉంటాయన్నారు.రోడ్డులో ఎక్కడప డితే అక్కడ ఆటోలో నిలిపి ట్రాఫిక్ కు అంతరాయం కలిగించవద్దన్నారు.

## నేడు బ్రాహ్మణపల్లె శ్రీఅవధూత నారాయణ స్వామి వారి ఆరాధనోత్సవం

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణ పల్లి గ్రామంలో 25 ఏళ్ల క్రితం జీవించి, అప్పట్లో భూత,వర్తమాన, భవిష్యత్తు కాలాల గురించి ప్రజలకు వివరిస్తూ, తన అతీ%శీ%ద్రీయశక్తుల ద్వారా ఎన్నోమహిమలు ప్రదర్శించి, జూలై 30, 200%వా% సంవత్సరంలో శివసాన్నిధ్యం చేరుకున్న తలారి కుటుంబానికి చెందిన అవధూత శ్రీనారాయణ స్వామి 25వ ఆరాధనోత్సవం జూలై 30, బుధవా రం గ్రామంలోని హైస్కూలు ఎదురుగా ఉన్న శ్రీ నారాయణస్వామి దివ్యమందిరంలో ఏర్పాటు చేస్తున్నట్లు గ్రామ ప్రజలు తెలిపారు.ఈ సందర్భంగా బుధవారంఉదయం 7 గంటలనుండి పూజ, తీర్థప్రసాదాలు, అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి అన్నదాన కార్యక్రమం ప్రారంభించనున్నట్లు వార్తలు తెలిపారు. బ్రాహ్మణపల్లి, వి.కొత్తపల్లి, నల్లపురెడ్డిపల్లి గ్రామాల కళాకారులచే భజన కార్యక్రమాలు, రాత్రి 8 గంటలకు గాలివీడు డాక్టర్ నాగేశ్వర బృందం వారి శ్రీహరి నాట్యకళామండలి వారిచే చెంచులక్ష్మి నాటకం ప్రదర్శించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులెల్లరు విచ్చేసి స్వామిని దర్శించుకుని, స్వామివారి కృపకు పాత్రులు కావలెనని వారు కోరారు.

## ఎం బి యుయూనివర్సిటీ లోప్రీ-ప్లేస్ మెంట్ సెషన్ నిర్వహణ..!



ప్రజాభూమి, చంద్రగిరి:

క్యాంపస్ ఎంగేజ్‌మెంట్‌లో భాగంగా, కాగ్నిజెంట్ పై మోహన్ బాబువిశ్వ విద్యాలయంలో ప్రీ-ప్లేస్‌మెంట్ సెషన్‌ను నిర్వహించింది, దీని ద్వారా చివరి సంవత్సరం బి.టెక్ విద్యార్థులను విలువైన పరిశ్రమ అంతర్దృష్టులు మరియు కెరీర్ సంసిద్ధతతో సిద్ధం చేశారు. ఈ సెషన్‌కు గ్లోబల్ డెలివరీ భాగస్వామి రాఘవేంద్ర కులకర్ణి నాయకత్వం వహించారు, వారు కొత్త ఐటీ ట్రెండ్‌లు, నియామక ప్రక్రియలు మరియు సేల్స్‌ఫోర్స్, సర్వీస్‌నౌ మరియు జావా వంటి ప్లాట్‌ఫామ్‌లలో నైపుణ్యాలకు పెరుగుతున్న డిమాండ్ గురించి చర్చించారు. వృత్తిపరమైన విజయానికి నిరంతర అభ్యాసం మరియు అనుకూలత యొక్క ప్రాముఖ్యతను కులకర్ణి కూడా నొక్కి చెప్పారు.అదనంగా, సీనియర్ హెచ్‌ఆర్ మేనేజర్ జితేందర్ సింగ్, జెన్‌సి ప్రోగ్రామ్ ద్వారా కాగ్నిజెంట్ యొక్క 2026 ఫ్రెషర్ నియామక చొరవల అవలోకనాన్ని అందించారు. ఈ ప్రోగ్రామ్‌లో జెన్‌సి (ఎంట్రీ-లెవల్ పాత్రలు), జెన్‌సి ప్రో (ప్రత్యేక ప్లాట్‌ఫామ్‌లు)జెన్‌సి నెక్స్ట్ (పూర్తి-స్టాక్ డెవలప్‌మెంట్) ఉన్నాయి.ప్రతిభను పెంపొందించడం మరియు పరిశ్రమ-విద్యా సహకారాన్ని బలోపేతం చేయడంలో కాగ్నిజెంట్ అంకితభావాన్ని నొక్కి చెప్పే ఆకర్షణీయమైన ప్రశ్నోత్తరాల విభాగంతో సెషన్ ముగిసింది ఈ కార్యక్రమానికి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ నాగరాజ్ రాంరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె. సారధి, కెరీర్ డెవలప్‌మెంట్ సెంటర్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కె. ఢిల్లీ బాబు హాజరై విద్యార్థులు కెరీర్‌లో రాణించాలని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రోత్సహించారు.

### జవహర్ నవోదయ విద్యాలయ-2 కలుజువ్వలపాడు

## 6వ తరగతి ప్రవేశ పరీక్ష దరఖాస్తుకు గడువు పొడిగింపు:




ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం తర్లపాడు మండలంలోని కలుజువ్వలపాడు గ్రామంలో ఉన్న జవహర్ నవోదయ విద్యాలయంలో 2026-27 విద్యాసంవత్సరంలో ఆరవ తరగతి ప్రవేశ దరఖాస్తుకు ఆఖరి తేదీని ఆగస్టు నెల13వ తారీకు దాకా పెంచడం జరిగిందని విద్యాలయ ప్రాచార్యులు బ్రహ్మానంద్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇందుమూలంగా విద్యాలయ యాజమాన్యం తెలియజేయునది ఏమనగా ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగాకోరారు

## శ్రీ శక్తి పీఠం లో నాగుల పంచమి (గరుడ పంచమి) పూజలు





ప్రజాభూమి, రామచంద్రపురం

రామచంద్రాపురం మండలం రాయల చెరువు కట్ట వద్ద వెలసియున్న శ్రీ శక్తి పీఠం నందు మంగళవారం నాగుల పంచమి (గరుడ పంచమి) మరియు మాస వారాహీ పంచమి సందర్భంగా.మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ రమ్యానందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో శ్రీ వారాహి దేవికి ఉదయం పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం పృథ్వీ సూక్త యుక్త మృత్తికా పూజ మరియు మంత్ర హెూమము అంగరంగ వైభవముగా నిర్వహించారు. ఆనంతరం శ్రీ వారాహీ దేవి కి దివ్య పృథ్వీ సూక్తంతో జరిగిన ప్రత్యేక మృత్తికను భక్తులకు ప్రసాదంగా వితరణ చేశారు.నాగుల పంచమి ( గరుడ పంచమి) సందర్భముగా నాగదేవతకు పంచామృత అభిషేకము మరియు ప్రత్యేక పూజలు నిర్వహించారు.సుమారు 500 మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.అందరికీ అన్న ప్రసాద వితరణ చేశారు.

## రెండు రోజుల్లో ముగియనున్న పంటల బీమా పథకం


### -వ్యవసాయ శాఖ అధికారిని బుజ్జి బాయ్ .



ప్రజాభూమి,మార్కాపురం

మార్కాపురం మండలంలోని పెద్ద నాగులవరం, నికరంపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారిని బుజ్జి బాయ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ పంట వేసిన ప్రతి రైతు ఈ పంట నమోదు మన గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారులు కలిసి ఈ పంట నమోదు ప్రక్రియ చేయించుకోవలెను అని తెలియజేశారు. ఈ పంట నమోదు చేసుకోవడం వలన ప్రకృతి వైపరీత్యాల వలన కలిగేటువంటి పంట నష్టపరిహారము మరియు వేసినటువంటి పంటను మద్దతు ధరకి అమ్ముకోవడానికి, పంటల బీమా వర్తిస్తుందని తెలిపారు. అదేవిధంగా కౌలుకు వేసుకునేటువంటి ప్రతి కౌలు రైతు కూడా ఈ పంట నమోదు చేయించుకోవలెను.అదేవిధంగా పంట సాగు చేసిన ప్రతి రైతు పంటల బీమా పథకం కింద మీ పేరును నమోదు చేసుకోగలరని తెలియజేశారు . వరి 860, కంది 430, ఎండుమిరప 4500, మినుములు 205 ఎకరానికి ప్రీమియం మన సిఎస్సి సెంటర్లో నమోదు చేయించుకోవాలని, పంటల బీమా రెండు రోజుల్లో ముగియనున్నది కావున గ్రామ వ్యవసాయ సహాయకుల దగ్గర సోయింగ్ సర్టిఫికేట్ తీసుకొని ఇన్సూరెన్స్ కట్టవలెనని తెలిపారు . అన్నదాత సుఖీభవ పథకం కింద ఎన్పీసీఐ ఇన్ ఆక్టివ్ మరియు లింకు కాని రైతులు వారి యొక్క రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి ఎన్పీసీఐ లింకుచేయించుకోవాలని సూచించారు. అదేవిధంగా ఈ పంట నమోదు ప్రక్రియలో మార్కాపురం ఏవో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద నాగులవరం వి ఏ ఏ ప్రభు, నికరంపల్లి వి ఏ ఏ రాజశేఖర్ రెడ్డి , అనిమల్ హస్బెండరీ డిపార్ట్మెంట్ వారు మరియు ఆయా గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

## పలు వార్డులలో పర్యటించి సమస్యలు తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని 16వ వార్డులో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో వార్డులో ని ప్రజలతో అడిగి తెలుసుకోగా వాళ్లు వివరించినటు వంటి ప్రధానమైన సమస్య డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల మురుగునీర్లు ప్రధాన రోడ్డుపైకి రావడం వల్ల రానుపోను ప్రజలకు చాలా ఆటంకం కలుగుతుంది ఈ రోడ్డు మీద నుంచి పిల్లలు గానీ వెళ్లాలంటే పెద్దలు వెళ్లాలన్న వృద్ధులు వెళ్లాలన్నా జారిపడేటటువంటి వాతావరణం ఏర్పడింది మరియు దేశంలో మన ప్రధానమంత్రి స్వచ్ఛభారత్ అభియాన్ అనేటువంటి పథకాన్ని ప్రారంభించిన విషయం మనకు తెలిసిందే ఈరోజు ఇలాంటి వాతావరణం ఏర్పడడం వల్ల ప్రజల అనారోగ్యానికి పాల్పడే అవకాశాలు కూడా ఉన్నాయి కావున దీన్ని మీడియా ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము తొందరగా ఈ విషయాన్ని పరిష్కరించాలని ఇందులో పాల్గొన్నటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు షేక్ రెహనాబాను మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిపార్ట్మెంట్ ప్రధాన కార్యదర్శి షేక్ మహబూబ్ వలి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## బంగారు కుటుంబాల ఎంపికలో పారదర్శకంగా ఉన్నాం.కమిషనర్ ఎన్.మౌర్య

### ఆటో మ్యుటేషన్ తో ఆస్తి మార్పు సులభతరం



ప్రజాభూమి,తిరుపతి,

రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఆటో మ్యుటేషన్ తో ఆస్తి మార్పు సులభతరం అవుతోందని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. మంగళవారం కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ నగరంలో ఏదైనా ఆస్తులు కొనుగోలు చేసిన తరువాత వారి పేర్లపై మార్చుకునేందుకు ఆఫీసు ల చుట్టూ తిరిగే పని లేకుండా ప్రభుత్వం నూతన విధానం తీసుకు వచ్చినదని అన్నారు. ఈ విధానం వలన స్థలం రిజిస్ట్రేషన్ చేసుకున్న తరువాత ఆస్తి వివరాలు, పన్నుల నమోదు ఆస్తి పన్నుల్లో ఆటోమేటిక్ గా మారుతాయని అన్నారు. ఈ విధానాన్ని ఆగస్టు 1 వ తేదీ నుండి అమల్లోకి వస్తుందని అన్నారు. మునిసిపల్ కార్యాలయంలో మ్యుటేషన్ చేసేందుకు సమయం పడుతుందని ఈ విధానం ద్వారా త్వరగా పూర్తి అవుతుందని అన్నారు. తప్పు రికార్డులు లేకుండా సక్రమంగా ఆన్లైన్ చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బృహత్తర కార్యక్రమం అయిన %జూ%4 పథకాన్ని విజయవంతంగా నిర్వహించనున్నామని అన్నారు. బంగారు కుటుంబాల ఎంపికలో పారదర్శకంగా వ్యవహరిస్తున్నామని అన్నారు..మార్గదర్శకులు కూడా ఎంతో ఉత్సాహంగా ముందుకు వస్తున్నారని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన అన్ని పథకాలను ప్రజల్లోకి సమర్ధవంతంగా తీసుకెళుతున్నామని అన్నారు.

## అలిపిరి - జూపార్కు మార్గంలో వ్యర్థాలు వేయకుండా చర్యలు చేపట్టండి. కమిషనర్ ఎన్.మౌర్య



ప్రజా భూమి,తిరుపతి

అలిపిరి నుండి జూ పార్కు వెళ్ళే మార్గంలో రోడ్డు పక్కన ఎటువంటి వ్యర్థాలు వేయకుండా తగు చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ అధికారులను కమిషనర్ ఎన్.మౌర్య ఆదేశించారు. అలిపిరి నుండి చెర్లోపల్లి వరకు వెళ్ళే మార్గాన్ని మంగళవారం నగరపాలక సంస్థ అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. అలిపిరి నుండి జూ పార్కు వరకు రోడ్డుకు ఇరువైపులా చెత్త, భవన నిర్మాణ వ్యర్థాలు ఉండడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అలిపిరి నుండి జూ పార్కు వరకు భవన నిర్మాణ వ్యర్థాలు, ఆహార పదార్థాల వ్యర్థాలను వేయడం వలన కుక్కలు, వన్య ప్రాణులు వస్తున్నాయని అన్నారు. దీంతో చిరుత పులులు వంటివి రోడ్లపైకి రావడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. అలిపిరి నుండి రోడ్డు పక్కన ఎక్కడా వ్యర్థాలు వేయకుండా సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రాత్రి సమయాల్లో ప్రత్యేకంగా సిబ్బందితో పెట్రోలింగ్ ఏర్పాటు చేసి వ్యర్థాలను వేసే వారిని గుర్తించి జరిమానాలు విధించాలని అన్నారు. రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన దుకాణాలను తొలగించి, పారిశుద్ధ్యం మెరుగ్గా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ రవి, డీసీపీ ఖాన్, డి.ఈ. మధుబాబు, ఏసిపి బాలాజి, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

## ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థుల బృందం సందర్శన



ప్రజాభూమి ,వేముల

హైదరాబాద్‌లోనిఉస్మానియా విశ్వవిద్యాలయం యొక్క భూగర్భ శాస్త్ర విభాగం నుండి ఉత్సాహభరితమైన విద్యార్థుల బృందం ఈరోజు తుమ్మలపల్లెను సందర్శించింది. భారతదేశ అణు ఇంధన చక్రానికి దోహదపడే యురేనియం మైనింగ్ మరియు ప్రాసెసింగ్ యొక్క కార్యాచరణ అంశాలను విద్యార్థులకు ప్రత్యక్షంగా తెలియజేయడానికి ఈ విద్యా సందర్శన నిర్వహించబడింది. యు సి ఎల్, సీనియర్ అధికారులు విద్యార్థులను హృదయపూర్వకంగా స్వాగతించారు మరియు దేశం యొక్క అణుశక్తి కార్యక్రమానికి కంపెనీ సహకారం యొక్క అందించారు. ఈ సందర్శనలో గని స్థలం, ప్రాసెసింగ్ ప్లాంట్ మరియు పర్యావరణ నిర్వహణ సౌకర్యాల యొక్క గైడెడ్ టూర్ ఉన్నాయి. తుమ్మలపల్లె నిక్షేపం యొక్క భూగర్భ శాస్త్రం, ఆ ప్రదేశంలో ఉపయోగించే ప్రత్యేకమైన ఆల్కలీన్ లీచింగ్ టెక్నాలజీ మరియు స్థిరమైన మైనింగ్ పద్ధతులకు కంపెనీ నిబద్ధతను ,యు సి ఎల్ నిపుణులు వివరించారు. ఈ సంభాషణ సెషన్‌లు యురేనియం అన్వేషణ మరియు మైనింగ్ రంగంలో భౌగోళిక శాస్త్రాల ఆచరణాత్మక అను వర్తనాలపై విద్యార్థులకు విలువైన అంతర్దృష్టులను అందించాయి. అధునాతన మైనింగ్ మరియు ప్రాసెసింగ్ టెక్నాలజీలను ఆచరణలో చూసే అవకాశాన్ని సందర్శకులు అభినందించారు మరియు సందర్శనను సులభతరం చేసినందుకు ,యు సి ఎల్ మరియు డి లకు తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ విద్యా ఔట్రీచ్ చొర డి యొక్క మైలురాయి 75వ సంవత్సర వేడుకల్లో భాగంగా విద్యాపరమైన నిశ్చితార్థం మరియు ప్రజా అవగాహన పట్ల ,యు సి ఎల్ యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుంది, ఇది సైన్స్, విద్య మరియు జాతీయ అభివృద్ధి మధ్య సినర్జీని హైలైట్ చేస్తుంది. కిసోర్ భగత్, సుమన్ సర్కార్, అమ్జాద్ అలీ, ఎల్.రాజేష్, మోహన్ రెడ్డి, వాసుదేవ్ రెడ్డి, విజయ్ కుమార్, విపిన్ కుమార్ శర్మ, ఎన్.వి.రెడ్డి పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించండి



ప్రజాభూమి, వేంపల్లె

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే భవన నిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డును పునఃప్రారంభిస్తామని, పెండింగ్ లో ఉన్న క్లైములు పరిష్కారం చేస్తామని ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామి ఇచ్చినట్లు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బల్లారపు రామాంజనేయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల సంక్షేమ బోర్డుకు ఛైర్మన్ ను నియమించియున్నారని, అయితే క్లైములు పరిష్కారం ప్రక్రియ ఇంకా ప్రారంభం కాలేదని తెలిపారు. వెంటనే సంక్షేమ బోర్డుకు పాలకమండలి ని ఏర్పాటు చేసి బోర్డు పూర్తి స్థాయిలో పని చేసేటట్లు చూడాలని, పెండింగ్ లో ఉన్న క్లైములను పరిష్కరించాలని కోరుతున్నట్లు తెలిపారు. బోర్డుకు తగు యంత్రాంగం సమకూర్చి పటిష్టం చేయాలని కోరుతూ వేంపల్లి భవన నిర్మాణ కార్మికులందరు కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ఉత్తరాల ద్వారా పోస్టు చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు బాలాజీ, దస్తగిరి, నాగేశ్వరావు, బుజ్జి పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ స్కూల్ విద్యార్థినిల త్రాగునీటి సమస్య తీర్చండి. సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య.



ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండలం లోనీ కస్తూర్బా గాంధీ పాఠశాలలో వర్షాలు సరిగా లేక భూగర్భ జలాలు అడుగంటిపోయి నీటి కష్టాలు ఏర్పడడం జరుగుతున్నది. అందులో భాగంగా మండల కేంద్రంలోని కస్తూర్బా స్కూల్ నందు రెండు వారాలుగా నీటి కొరత ఏర్పడినది. స్కూల్ విద్యార్థినిలు స్నానాలకు నీటి కొరతతో సక్రమంగా స్నానాలు చేయలేకపోతున్నారు. బట్టలు ఉతకాలంటే నీళ్లు లేక విడిచిన బట్టలన్నీ అట్టే నిలువ చేసుకొని వారి తల్లిదండ్రులు వచ్చిన తర్వాత వాళ్ల తల్లిదండ్రుల ద్వారా ఇంటికి పంపించి ఉతికించుకొని తిరిగి బట్టలు తెప్పించుకోవడం జరుగుతున్నది. ఈ నీటి సమస్యలను విద్యార్థినుల తల్లిదండ్రులు ఎంపీడీవో గారికి నీటి సమస్య పరిష్కరించండి అని ఈమధ్య కోరడం జరిగినది. సిపిఐ పార్టీగా నీటి సమస్యపై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు గారిని నీటి సమస్య గురించి వివరణ అడగగా మేడం గారేమో నీటి సమస్య ఉంది కానీ ట్యాంకర్ల ద్వారా తోలుతున్నామని చెప్పడం జరుగుతున్నది.. నీటి సమస్యలు పరిష్కారం కోసం స్కూల్ విద్యార్థినుల తల్లిదండ్రులతో కలిసి ఎంపీడీవో కి కూడా నీటి సమస్య పరిష్కరించాలని కోరడం జరిగినది. అలాగే కొత్త బోర్ వేసుకున్నాం. ఆ బోరుకు విద్యుత్ కనెక్షన్ విద్యుత్ ఏఈ గారు ఇవ్వడంలోనిరీక్షణ వహిస్తున్నారని చెప్పడం జరుగుతున్నది. కావున విద్యుత్ అధికారులు స్కూల్లోని బోరికి వెంటనే విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలి. తాసిల్దారు, ఎంపీడీవో, వెంటనే ట్యాంకర్ల ద్వారా స్కూల్ పిల్లలకు నీటిని సప్లై చేసి పిల్లలకు నీటి సమస్య రాకుండా చూడాలి, అలాగే త్రాగునీరు కూడా పిల్లల సొంత ఖర్చు కాకుండా ప్రభుత్వమే ఫిల్టర్ నీళ్లు విద్యార్థినులకు తాగునీరు అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఈ నీటి సమస్య వెంటనే పరిష్కరించకపోతే విద్యార్థిని తల్లిదండ్రులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సి వస్తుందని సిపిఐ పార్టీగా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శులు, పెద్దిరాజు, కి, బాలు, మండల కార్యవర్గ సభ్యులు, దావీదు, బాల ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే బ్యాంకు దోపిడీ నిందితులను పట్టుకుంటాం..

### -రంగంలోకి ప్రత్యేక బృందాలు -వివిధ కోణాల్లో దర్యాప్తు
### -ఖాతాదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
### -సంఘటనా స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ వి. రత్న



ప్రజాభూమి, హిందూపురం టౌన్

శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం రూరల్ మండలం పారిశ్రామిక వాడ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలో సంచలనం సృష్టించిన దోపిడీ సంఘటన విదితమే. ఈ కేసును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న పోలీసులు ఇప్పటికే దర్యాప్తును ప్రారంభించారు. ఈ నేపథ్యంలో మంగళవారం జిల్లా ఎస్పీ వి.రత్న దోపిడీ జరిగిన తూమకుంట పారిశ్రామిక వాడ ఎస్.బి.ఐ. శాఖను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆమె నేరుగా సంఘటనా స్థలానికి చేరుకుని బ్యాంకు లోపల జరిగిన పరిణామాలపై ఎస్పీ బ్యాంకు మేనేజర్, ఇతర సిబ్బందితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. దొంగలు బ్యాంకులోకి ఎలా ప్రవేశించారు, ఎంత నగదు, బంగారం అపహరించారు అనే అంశాలపై ఆమె ఆరా తీశారు. ఘటనాస్థలంలో వేలిముద్రల నిపుణులు, డాగ్ స్క్వాడ్‌తో ఆధారాలు సేకరించిన తీరును పర్యవేక్షించారు. అలాగే బ్యాంకు లోపల, చుట్టుపక్కల అమర్చిన సీసీటీవీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించి, నిందితుల ఆచూకీ గుర్తించేందుకు సిబ్బందికి అవసరమైన సూచనలు చేశామన్నారు.దర్యాప్తు పురోగతిపై మీడియాతో మాట్లాడిన ఎస్పీ రత్న దొంగలను వీలైనంత త్వరగా పట్టుకుని చట్టం ముందు నిలబెడతామని పేర్కొన్నారు. హిందూపురం రూరల్ ఎస్‌బీఐ బ్యాంకులో జరిగిన దొంగతనం నగదు దాదాపు రూ.38 లక్షల నగదు, 11కేజీలు 400 గ్రాములు బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు తెలిసిందన్నారు. ఈ కేసును తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ప్రత్యేక పోలీసు బృందాలు దర్యాప్తు ప్రారంభించాయని, అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేపట్టడం జరుగుతుందన్నారు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని తెలిపారు. ఖాతాదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణకు జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుబడి ఉందన్నారు. బ్యాంకు దోపిడీ కేసును ఛేదించేందుకు జిల్లా పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర సరిహద్దుల్లో తనిఖీలను ముమ్మరం చేశామని, దొంగలు ఎక్కడికీ పారిపోకుండా అన్ని మార్గాలను గాలింపు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ మహేష్, సిఐలు ఉన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677